




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
PEN POWER TELUGU DAILY
ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 285 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 21 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 285 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 21 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## భారత్ దెబ్బకు విలవిల... ఒప్పుకున్న పాకిస్థాన్ ఉప ప్రధాని



- భారత దాడుల వల్లే కాల్పుల విరమణ కోరామన్న పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్
- రావల్పిండి, పంజాబ్‌లోని రెండు పాక్ వాయుసేన స్థావరాలపై భారత్ దాడులు
- సౌదీ అరేబియా, అమెరికా జోక్యంతో కాల్పుల విరమణకు పాక్ అభ్యర్థన

**పెన్ పవర్ డెస్క్:**గత నెలలో భారత్‌తో కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవడానికి తామే చొరవ చూపాల్సి వచ్చిందని పాకిస్థాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా

వివరాలు 11లో..

## 60 యుద్ధ విమానాలతో ఇరాన్ లో నిప్పుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్... వందలమంది మృతి



- ఇరాన్‌లోని పలు సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ భారీ వైమానిక దాడులు
- అణు కార్యక్రమంతో సంబంధమున్న ఎస్పీఎన్‌డీ సంస్థ ప్రధాన లక్ష్యం
- 60కి పైగా యుద్ధ విమానాలతో క్షిపణి తయారీ కేంద్రాలపై బాంబుల వర్షం
- టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయం ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటన
- ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లో 639 మంది మృతి చెందినట్లు సమాచారం

**పెన్ పవర్ డెస్క్:**ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఇరాన్‌లోని కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ శుక్రవారం రాత్రి భీకర వైమానిక దాడులకు పాల్పడింది. 60 యుద్ధ విమానాలతో ఇరాన్ లోని లక్ష్యాలపై నిప్పులు చెరిగింది. ముఖ్యంగా, ఇరాన్ అణు కార్యక్రమంతో సంబంధం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న డిఫెన్సివ్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ సంస్థ (ఎస్పీఎన్‌డీ) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో దాదాపు 639 మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారం.

వివరాలు 11లో..

## ఆంగ్ల భాషపై అమిత్ షా వ్యాఖ్యలు.. స్పందించిన రాహుల్ గాంధీ

- ఆంగ్ల భాష నేర్చుకోవడం అవమానకరం కాదన్న రాహుల్ గాంధీ
- ప్రపంచంతో పోటీ పడాలంటే ఆంగ్లం తప్పనిసరి అని స్పష్టీకరణ
- విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని వెల్లడి
- పేద విద్యార్థుల ఉన్నతి బీజేపీ, ఆర్ఎస్ఎస్ లకు ఇష్టం లేదని విమర్శ
- మాతృభాషలతో పాటు ఆంగ్ల విద్య అవసరమని సూచన

వివరాలు 11లో..



## జగన్ పర్యటన సందర్భంగా మృతి చెందిన సింగయ్య కుటుంబానికి రూ. 10 లక్షల చెక్ అందించిన అంబటి

- సింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేతలు అంబటి, మోదుగుల
- సింగయ్య మృతిని కూటమి ప్రభుత్వం రాజకీయం చేస్తోందన్న అంబటి
- కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని పార్టీ నేతల హామీ




**పెన్ పవర్ డెస్క్:**పల్నాడు జిల్లాలో వైసీపీ అధినేత జగన్ పర్యటన సందర్భంగా జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఆ పార్టీ కార్యకర్త మృతిచెందడం విషాదాన్ని నింపింది. వెంగళాయపాలెం గ్రామానికి చెందిన సింగయ్య అనే కార్యకర్త ఈ ప్రమాదంలో మరణించారు. ఈ దురదృష్టకర సంఘటన నేపథ్యంలో, వైసీపీ సీనియర్ నేతలు సింగయ్య కుటుంబాన్ని పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

వివరాలు 11లో..

# యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం

- నేడు11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, రాష్ట్రవ్యాప్త వేడుకలకు పిలుపు
- విశాఖ ఆర్కే బీచ్‌లో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు హాజరు
- యోగాతో శారీరక, మానసిక ఒత్తిడి దూరమవుతుందన్న చంద్రబాబు
- వాడవాడలా యోగా సాధనతో చరిత్ర సృష్టిద్దామని పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో నేడు (జూన్ 21) జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు ప్రజలకు పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా యోగా సాధనలో సరికొత్త రికార్డు సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

**యోగా - మన సంస్కృతి, మన ఆరోగ్యం**

యోగా మన ప్రాచీన సంస్కృతిలో భాగమని, అది మనకు లభించిన అమూల్యమైన సంపద అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. శారీరక, మానసిక ఒత్తిళ్లను తగ్గించడంలో

వివరాలు 11లో..



## అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడడం కూడా నేరమే... అది మర్చిపోవద్దు

- అప్రజాస్వామికంగా మాట్లాడే వారిని ప్రజలు గమనించాలని పవన్ సూచన
- మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందన
- సినిమా డైలాగులు నిజ జీవితంలో కుదరవని హితవు
- అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిక
- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం
- రౌడీ షీట్లు తెరిచి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అణచివేస్తామన్న పవన్

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో అప్రజాస్వామికంగా వ్యవహరించేవారిని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించబోమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అటువంటి వారిని ప్రజలు నిశితంగా గమనించాలని, అసాంఘిక శక్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన హెచ్చరించారు. వైసీపీ అధినేత జగన్ సినిమా డైలాగులతో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పవన్ కల్యాణ్ గురువారం మీడియా ద్వారా స్పందించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలను కట్టడి చేయకపోగా, వాటిని సమర్థించేలా మాట్లాడే వారి నేరపూరిత ఆలోచనలను ప్రజలు గమనించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమేనన్న విషయాన్ని ఎవరూ మరచిపోరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అందరూ సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. సినిమాల్లో చెప్పే డైలాగులు సినిమా హాళ్ల వరకే బాగుంటాయని, వాటిని నిజ జీవితంలో అమలుచేస్తామంటే ప్రజాస్వామ్యంలో కుదరదని ఆయన హితవు పలికారు. చట్టం, నియమ నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాల్సిందేనని నొక్కిచెప్పారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని, బాధ్యతాయుతమైన

వివరాలు 11లో..

## చంద్రబాబు తలచుకుంటే జగన్ రెండు నిమిషాల్లో జైల్లో ఉంటారు

- టీడీపీ ప్రభుత్వానికి కక్ష సాధింపు ఉద్దేశం లేదన్న మంత్రి లోకేశ్
- సాక్ష్యాలుంటే జగన్‌తో సహా ఎవరినీ వదిలిపెట్టబోమని స్పష్టీకరణ
- మద్యం, వివేకా హత్య కేసుల్లో జగన్ ప్రమాణం చేస్తారా అని సవాల్
- ప్రధాని మోదీతో భేటీపై తొలిసారి పెదవి విప్పిన మంత్రి నారా లోకేశ్
- సూపర్ సిక్స్ హామీల అమలు, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యం



**పెన్ పవర్ డెస్క్:**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. మద్యం కుంభకోణంలో జగన్‌కు ఒక్క పైసా కూడా ముట్టలేదని దేవుడిపై ప్రమాణం చేయగలరా అని బహిరంగ సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవని చెబుతూనే, గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

**జగన్‌కు లోకేశ్ సూటి సవాల్**

మద్యం కుంభకోణంపై జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "మద్యం వ్యాపారంలో ఒక్క పైసా కూడా తినలేదని జగన్ దేవుడి మీద ప్రమాణం చేయాలి. ఇదే నా సవాల్. గతంలో వివేకా హత్య కేసులో మా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని నేను ప్రమాణం చేస్తానని, మీరు కూడా రావాలని అలిపిరిలో సవాలు విసిరితే జగన్ పారిపోయారు" అని గుర్తుచేశారు. చంద్రబాబు నిజంగా కక్ష సాధించాలనుకుంటే రెండు నిమిషాలు పట్టదని, కానీ తాము విధానాల ప్రకారమే వెళ్తామని, ప్రజలు

వివరాలు 11లో..

## ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజు ఎంతో దూరం లేదు

- అమిత్ షా సంచలన వ్యాఖ్యలు
- ఆంగ్లం వలసవాద బానిసత్వానికి చిహ్నమన్న అమిత్ షా
- కొన్నాళ్లకు ప్రజలే ఆంగ్లాన్ని తిరస్కరిస్తారని జోస్యం
- స్థానిక భాషలతోనే భారతీయ సంస్కృతి, వారసత్వాలకు గుర్తింపు అని వ్యాఖ్య




వివరాలు 11లో..

## విశాఖలో గవర్నర్‌తో మంత్రి లోకేశ్ భేటీ... 'యోగాంధ్ర'కు సర్వం సిద్ధం

- ప్రపంచ యోగా దినోత్సవం కోసం విశాఖకు గవర్నర్ అబ్దుల్ నజీర్
- గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి నారా లోకేశ్
- పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి 'యువగళం' పుస్తకం అందజేత
- నేడు విశాఖలో 5 లక్షల మందితో 'యోగాంధ్ర' కార్యక్రమం
- ప్రపంచ రికార్డు లక్ష్యంగా ఏపీ ప్రభుత్వ భారీ ఏర్పాట్లు
- 'యోగాంధ్ర'కు హాజరుకానున్న ప్రధాని నరేంద్ర మోదీ

వివరాలు 11లో..



## 'యోగాంధ్ర'తో ప్రపంచం ఏపీ వైపు చూస్తోంది... కూటమి నేతలను అభినందించిన మోదీ

- (జూన్ 21) విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం
- విశాఖ చేరుకున్న ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికిన చంద్రబాబు, పవన్, లోకేశ్
- ఏపీ నేతల సమష్టి కృషి ప్రశంసనీయమన్న ప్రధాని మోదీ

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమం ఏర్పాట్లపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విశాఖ ఎంపీ భరత్‌లతో ప్రధాని ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని, దీని ద్వారా ప్రపంచం ఏపీ వైపు చూసేలా చేశారని

వివరాలు 11లో..



ఎడిటర్ వ్యూ

## ఏపీలో రప్పా రప్పారాజకీయం..
### సిల్వర్ స్క్రీన్ పై నుంచి పొలిటికల్ డైలాగుల్లా మారి?

ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం రాజకీయాలు ప్రతి రోజూ హీటెక్కుతున్నాయి. ఎన్నికలయి ఏడాది పూర్తి కాక ముందే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలయింది. 2019లో టీడీపీ పార్టీ ఓడిపోయినప్పుడు కూడా ఇంతే.ఏడాదిలోనే అప్పుడు కూడా రాజకీయాలు వేడెక్కాయి. ఎన్నికల వరకూ కొనసాగాయి. ఇప్పుడు కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా పర్యటనతో మరింత హీటెక్కాయి. రప్పా రప్పా రాజకీయాలు నడుస్తున్నాయి. పుష్ప సినిమాలో డైలాగులు నేరుగా పొలిటికల్ స్క్రీన్ పై ప్రత్యక్ష్యమవుతున్నాయి. మాటల యుద్ధం మొదలయింది. ఇద్దరు ఎవరికి వారు తగ్గేదిలేదు అన్నట్లుగానే చంద్రబాబు, జగన్ వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా యువతను ఆకట్టుకునేందుకు ఇలాంటి నినాదాలతో నేతలు ముందుకు వెళుతున్నారా? అన్నఅనుమానం అందిరిలోనూ కలుగుతుంది.

**సోషల్ మీడియావార్...**

జగన్ పల్నాడు జిల్లాలో పర్యటనలో ఇద్దరు మరణించారని, వారి మృతి జగన్ కారణమని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు కందుకూరులో,గుంటూరులో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో అమాయకులు మరణించిన విషయాన్ని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియా పోస్టుల ద్వారా గుర్తు చేస్తున్నారు. నాడు ఇరుకు సందుల్లో పెట్టి జనం వచ్చారని నమ్మించే ప్రయత్నం చేయబట్టే కందుకూరులో అంత మంది మరణించడానికి కారణమని నాడు అధికారంలో ఉన్న వైసీపీ చెప్పి రాష్ట్రమంతటా సభలు, సమావేశాలపై ఆంక్షలు విధిస్తే, నేడు జగన్ పర్యటనపై ఆంక్షలు విధిస్తూ మూడు వాహనాలకు, వందమందికిమించి వెళ్లడానికి వీలు లేదని చెబుతోంది.

**అధికారంలో ఎవరున్నా...**

నాడు జగన్ అయినా నేడు చంద్రబాబు అయినా ఒకటే లక్ష్యం. సభలకు, సమావేశాలకు, పర్యటనలకు ఎక్కువ మంది జనం వచ్చినట్లు కనపడితే అది సామాన్య ప్రజలపై ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన కట్టడి చేయడానికి కారణమంటున్నారు. ప్రధానంగా ప్రధాన మీడియా మరుగున పడిపోయి సోషల్ మీడియా విస్తృతంగా పెరిగిన నేటి కాలంలో పర్యటనలకు హైప్ రావడం ఇష్టం లేకనే ఇలాంటి అనవసర ఆంక్షలు పెడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నాడు జగన్ ఏపీలో రాజకీయ సభలు, సమావేశాలకు ఏకంగా ఒక జీవోను విడుదల చేశారు. దానిపై అప్పట్లో చంద్రబాబు న్యాయపోరాటం చేశారు.నేడు చంద్రబాబు ప్రభుత్వంలో కూడా అదేరకమైన ఆంక్షలు విధిస్తుండటంతో ఏపీ పాలిటిక్స్ నిజంగానే రప్పా రప్పాగానే నడుస్తున్నాయంటున్నారు. ఇద్దరిలో ఎవరూ సుద్దపూసలు కాదు. పుణ్యాత్ములు కాదన్నది సామాన్యుల మాటగా వినిపిస్తుంది.

**తప్పు కాదన్న జగన్.. తప్పేనన్న బాబు...**

ఇక వైసీపీ అధికారంలోకి రాగానే జాతరలో పొట్టేళ్లను నరికినట్లు రప్పారప్పా నరికేస్తామంటూ జగన్ పల్నాడు పర్యటనలో ఫ్లెక్సీలు వెలిశాయి.అయితే ఆ ఫ్లెక్సీపట్టుకుంది గతంలో టీడీపీ కార్యకర్త అని వైసీపీనేతలు చెబుతున్నారు. అసలు రప్పా రప్పా అంటూ పుష్పసినిమాడైలాగు చెబితే తప్పేంటి.. అడ్డంగా తల అటు ఇటూ ఊపినా కేసులు పెట్టడం కామన్ అయిందని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించారు. ఇదేమి రాజకీయం అంటూ ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కౌంటర్ ఇస్తూ నాయకులకు హుందాతనం ఉండాలని, ఒకవైపు యోగా డే వేడుకలు జరుగుతుంటే మరికొందరు రప్పా రప్పా అంటున్నారన్నానిఎద్దేవా చేశారు. ఒకప్పుడు ఊళ్లలో గ్రామ దేవతలకు పొట్టేళ్లను బలి ఇచ్చేటప్పుడు రప్పా రప్పా అనేవారని, ఇష్టానుసారంగా టెర్రరిజం క్రియేట్ చేస్తే ఊరుకోబోమని చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో మొత్తం మీద ఏపీలో రప్పా రప్పారాజకీయం ఎటువైపు దారి తీస్తుందోచూడాలి.

# ఒక భూమి, ఒక ఆరోగ్యం : యోగాతోనే సాధ్యం






**నేడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం**

2025 అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంగా, ప్రధాని నరేంద్ర మోదీ మార్చి 31న "మనకి బాత్"లో ప్రకటించిన థీమ్ "ఒక భూమి, ఒక ఆరోగ్యం" వ్యక్తిగత ఆరోగ్యమే కాదు, పర్యావరణ ఆరోగ్యాన్ని కూడా సమంగా నిలబెడుతున్నదిగా నిలుస్తోంది. ఈ సందేశం మన ఆరోగ్యం, ప్రకృతితో గల అనుబంధాన్ని గుర్తు చేస్తోంది.

**భగవద్గీతలో శ్రీకృష్ణుని మాటలు:**

"అనన్యాశ్చింతయంతో మాం ఏ జనాః పర్యుపాసతే, తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం" అర్థం ఏమిటంటే, పరమాత్మను ఆశ్రయించినవారి యోగక్షేమాలను స్వయంగా తానే నిర్వహిస్తాడు.ఈ రెండు లక్ష్యాలైన యోగం మరియు క్షేమం కలిసినప్పుడే జీవితం సార్థకమవుతుంది. యోగం మనకు సాధనను, ఆత్మనిర్మాణాన్ని ఇస్తే, క్షేమం దానిని నిలబెట్టే శక్తిని ఇస్తుంది.

**నేటి కాలానికి అన్వయము:**

డిజిటల్ ప్రపంచంలో, మనిషి విభిన్నమైన అలవాట్లతో జీవన విధానాలను మరచిపోతున్నాడు. ఇలాంటి సమయంలో యోగక్షేమం పట్ల చైతన్యం కలిగి ఉండటం అత్యంత అవసరం. "యోగం" మనల్ని నిలబెట్టే "శక్తి" అయితే, "క్షేమం" మనకు ఆశ్రయం కలిగించే "రక్షణ కవచం".

**యోగా పితా మహుడు:**

యోగాకు ఎంతో ప్రాచీన చరిత్ర ఉంది. ఋగ్వేదం, పౌరాణిక పుస్తకాలలో కూడా యోగా గురించి ప్రస్తావించబడింది. సింధు నాగరికత కాలం నాటికే యోగా ఆచరణలో ఉన్నట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. పతంజలి యోగాసనాలను ఒక చోట చేర్చి యోగాకు ఒక రూపునిచ్చాడు. అందుకే పతంజలిని "యోగా పితా మహుడి"గా అభివర్ణిస్తారు. కొద్దిపాటి మార్పులు చేర్పులతో పలు విధానాలు ప్రాచుర్యంలోకి వచ్చాయి. భారతీయ జీవన విధానంలో భాగమైన యోగా ఇప్పుడు ప్రపంచవ్యాప్తమైంది.

**ఐక్యరాజ్యసమితి:**

దాని సార్వత్రిక ఆకర్షణను గుర్తించి, 2014 డిసెంబర్ 11న, ఐక్యరాజ్యసమితి 69/131 తీర్మానం ద్వారా జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది .

అంతర్జాయ యోగా దినోత్సవాన్ని ఏర్పాటు చేసే ముసాయిదా తీర్మానాన్ని భారతదేశం ప్రతిపాదించింది మరియు రికార్డు స్థాయిలో 175 సభ్య దేశాలు ఆమోదించాయి. ఈ ప్రతిపాదనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జనరల్ అసెంబ్లీ 69వ సెషన్ ప్రారంభోత్సవంలో తన ప్రసంగంలో ప్రవేశపెట్టారు, దీనిలో ఆయన ఇలా అన్నారు: "యోగా మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన అమూల్యమైన బహుమతి. యోగా మనస్సు మరియు శరీరం, ఆలోచన మరియు చర్య యొక్క ఐక్యతను కలిగి ఉంటుంది. మన ఆరోగ్యానికి మరియు మన శ్రేయస్సుకు విలువైన సమగ్ర విధానం. యోగా కేవలం వ్యాయామం గురించి కాదుబీ ఇది మీతో, ప్రపంచంతో మరియు ప్రకృతితో ఏకత్వ భావాన్ని కనుగొనడానికి ఒక మార్గం."

**యోగసాధన:**

యోగా సాధన వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవ లక్ష్యం.ఈ పది సంవత్సరాలలో యోగ ప్రపంచ వ్యాప్తంగా మార్పును తీసుకు వచ్చింది.ప్రపంచ వ్యాప్తంగా యోగ సాధనలో ఒక కొత్త ధోరణిని గమనించవచ్చు. యోగను సాధన చేసే ధోరణి యూరోప్ లోని పలు దేశా లలో శరవేగంగా విస్తరిస్తున్నది. ప్రస్తుతం జర్మనీలో దాదాపు ఒకటిన్నర కోట్ల మంది యోగ సాధకులుగా మారిపోయారు.



**యోగ పై పరిశోధన:**

2015లో తుర్క్ మెనిస్తాన్ లో ఒక యోగ సాధన కేంద్రం ప్రారంభమైంది యోగ అక్కడ ఎంతగానో ప్రజాదరణకు నోచుకొన్నది. తుర్క్ మెనిస్తాన్లో ప్రభుత్వ వైద్య విశ్వవిద్యాలయంలో యోగ ప్రధానమైన చికిత్స పద్ధతిని చేర్చడమైంది. సౌదీ అరేబియా అయితే యోగను విద్య వ్యవస్థలోకి ప్రవేశపెట్టడమైంది. మంగోలియాలో మంగోలియన్ యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక యోగ పాఠశాలలు నడుస్తున్నాయి. ప్రపంచం అంతటా ప్రధాన సంస్థలు, విశ్వవిద్యాలయాలు యోగ పై పరిశోధనలను నిర్వహించడంతో పాటు పరిశోధన పత్రాలను కూడా ప్రచురిస్తున్నాయి.

**అత్యంత గొప్పదైన శక్తి:**

యోగ ఒక్క క్రమశిక్షణయే కాకుండా అది ఒక విజ్ఞాన శాస్త్ర మనికూడా చెప్పాలి. ఒక అంశం పైన దృష్టిని కేంద్రీకరించడం అనేది మానవ మస్తిష్కానికి ఒక పెద్ద సవాలుగా నిలుస్తోంది. దీనికి సైతం ఒక సమాధానాన్ని యోగ అందిస్తుంది. మానవ మేధకు ఉన్న అత్యంత గొప్పదైన శక్తి ఏకాగ్రత అని మనకు తెలుసు. ఈ సామర్థ్యాన్ని కూడా యోగ ద్వారాను, ధ్యానం ద్వారాను పెంపొందింప చేసుకోవచ్చు. ఈ కారణంగా యోగను ఉద్యోగులకు ఏకగ్రత పెరగటానికి మానసిక వత్తిడిని నుంచి ఉపశమనం పొందటానికి బహుళ జాతి సంస్థలు సైతం యోగ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి.సైన్యం మొదలుకొని క్రీడల వరకు అనుసరించవలసిందంటూ సూచించడం జరుగుతోంది. వ్యోమగాములకు వారి అంతరిక్ష కార్యక్రమ సంబంధ శిక్షణలో యోగను, ధ్యానాన్ని బోధించడం జరుగుతోంది. ఇది పనితీరును, సహనశక్తిని వృద్ధి చేస్తుంది.

**సమా జంలో సానుకూలమైన మార్పు:**

ప్రస్తుత కాలంలో అనేక జైళ్ళలో ఖైదీలు యోగ సాధన చేసేందుకు తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీని వల్ల వారు వారి మనస్సులలో సానుకూలమైన ఆలో చనల పైన దృష్టిని కేంద్రీకరించ గలుగుతారన్న మాట. సమా జంలో సానుకూలమైన మార్పులకు యోగ బాటను పరుస్తోంది.

**యోగా పర్యాటక కేంద్రం:**

ప్రపంచంలో అన్ని మూలల నుండి పర్యటకులు భారతదేశానికి వస్తున్నారు. యోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భార తీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువు కునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు భారతదేశాన్ని "యోగా పర్యాటక కేంద్రంగా" ప్రోత్స హించడానికి దారితీసింది యోగా ఉపాధికి చేయూతగా ఆర్థిక రంగానికి ఆలంబనగా కీలక పాత్ర పోషిస్తోంది.

శ్రీ నరేంద్ర మోదీ పిలుపు:

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపుమేరకు యావత్ భారతదేశం "యోగా" పై దృష్టి సారించింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రులు ప్రతిష్టాత్మకంగా "యోగాంధ్ర 20 25 కార్యక్రమం" ను చేపడుతున్నారు.

**అంతర్జాతీయ యోగా దినోత్సం:**

**విశాఖపట్నం:**

"ఈ ఏడాది జూన్ 21న మనం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సం ఘనంగా జరుపుకోనున్నాం. ఈ చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించాం. గత దశాబ్ద కాలంగా దేశ ప్రజలు ఈ గొప్ప కార్యక్రమానికి అందిస్తున్న ఆదరణ ఒక ప్రత్యేకం. గత పదేళ్లుగా యోగా కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది జూన్ 21న విశాఖపట్నం కేంద్రంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం" అనే థీమ్తో ముందుకు వెళ్తున్నాం. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యత స్ఫూర్తిని కూడా ప్రతిబింబిస్తుంది.

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం:**

ఇందులో భాగంగా బుధవారం ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా యంత్రాంగం సమిష్టి కృషితో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థులతో, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితో యోగాంధ్ర 2025 కార్యక్రమంను నిర్వహించారు.

**సవీత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్:**

చెన్నై లోని సవీత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, 5000 మందికి పైగా విద్యార్థులు ఉమ్మడి యోగా ప్రోటోకాల్ను ప్రదర్శించడానికి సంపూర్ణ సామరస్యంతో సమావేశమయ్యారు, ఆ తర్వాత 11 నిమిషాల్లో 11 ముద్రల శక్తివంతమైన ప్రదర్శన జరిగింది. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు ఇది ఒక ఉద్యమం.

**తుది వట**

ఈ యోగా దినోత్సవాన్ని మనం ఓ అవకాశంగా తీసుకొని, ఒక ఆరోగ్యవంతమైన జీవితం మరియు ఒక ఆరోగ్యవంతమైన భూమి కోసం కలసి కృషి చేద్దాం. యోగా అనేది ఒక వ్యాయామ పద్ధతి కాదు, అది మనిషిని తను చేరుకోగల అత్యునత్త స్థితికి చేరవేసే ఒక సంపూర్ణ సాంకేతిక పరి జ్ఞానం. "ఒక భూమి, ఒక ఆరోగ్యం" అనే థీమ్ ద్వారా మనం తెలిసికోవలసిన విషయం మన ఆరోగ్యం, మన భూమి ఆరోగ్యం కలిసి పోయినవి. యోగా ద్వారా వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాక, ప్రకృతిని ప్రేమించడం, పరిరక్షించడం కూడా మన బాధ్యత.

**ప్రొఫెసర్. డాక్టర్. శ్రీగౌరి కోసూరి**
**సవీత స్కూల్ ఆఫ్ లా,**
సవీత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్, చెన్నై

# రూ.7.42 కోట్ల మోసం కేసులో ఐపీఎస్ అధికారిణి భర్త అరెస్ట్

**ఐపీఎస్ అధికారిణి భర్త పురుషోత్తం చవాన్ మరో ఆర్థిక మోసం కేసులో అరెస్ట్**

**సూరత్ వ్యాపారికి రూ.7.42 కోట్లు టోకరా వేసినట్టు ఆరోపణ**

**ప్రభుత్వ కోటా ప్లాట్లు, కాంట్రాక్టుల పేరిట డబ్బు వసూలు**

**ముంబై ఆర్థిక నేరాల విభాగం పోలీసుల అదుపులోకి చవాన్**

**గతంలోనూ రూ.24.78 కోట్ల మోసం కేసులో అరెస్ట్ అయిన చవాన్**

మహారాష్ట్రకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారిణి భర్త మరో భారీ ఆర్థిక మోసం కేసులో అరెస్ట్ అయ్యారు. ఇదివరకే ఒక చీటింగ్ కేసులో అరెస్టయిన ఆయన, తాజాగా రూ.7.42 కోట్ల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ముంబై ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మహారాష్ట్ర కేడర్కు చెందిన ఐపీఎస్ అధికారిణి రష్మీ కరాండికర్ భర్త పురుషోత్తం చవాన్పై పలు ఆర్థిక నేరాలకు సంబంధించిన ఆరోపణలు ఉన్నాయి. గుజరాత్లోని సూరత్కు చెందిన ఒక వ్యాపారితో పాటు మరికొందరిని ఆయన రూ.7.42 కోట్ల మేర మోసగించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రభుత్వ కోటా కింద తక్కువ ధరలకే ప్లాట్లు ఇప్పిస్తానని నమ్మబలికి వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా, మహారాష్ట్ర పోలీస్ అకాడమీకి టీ షర్టులు సరఫరా చేసే కాంట్రాక్టును సదరు వ్యాపారవేత్తకు ఇప్పించేందుకు తాను సహాయం చేస్తానని కూడా చవాన్ హామీ ఇచ్చారని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంపై అందిన ఫిర్యాదు మేరకు అధికారులు లోతుగా దర్యాప్తు చేపట్టారు.కాగా, పురుషోత్తం చవాన్ గతంలోనూ ఇలాంటి ఆర్థిక మోసాలకే పాల్పడ్డారు. ముంబై, థానే, పుణే నగరాల్లో ప్రభుత్వ కోటా కింద రాయితీ ధరలకు ప్లాట్లు ఇప్పిస్తానని చెప్పి ఎంతో మందిని నమ్మించారు. ఈ విధంగా దాదాపు రూ.24.78 కోట్ల మేర మోసం చేశారన్న ఆరోపణలపై గత నెలలోనే పోలీసులు అతనిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న చవాన్ను, తాజా రూ.7.42 కోట్ల మోసం కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు.

## ఏపీలో రప్పా రప్పారాజకీయం.. సిల్వర్ స్క్రీన్ పై నుంచి పొలిటికల్ డైలాగుల్లా మారి?

ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం రాజకీయాలు ప్రతి రోజూ హీటెక్కుతున్నాయి. ఎన్నికలయి ఏడాది పూర్తి కాక ముందే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలయింది. 2019లో టీడీపీ పార్టీ ఓడిపోయినప్పుడు కూడా ఇంతే.ఏడాదిలోనే అప్పుడు కూడా రాజకీయాలు వేడెక్కాయి. ఎన్నికల వరకూ కొనసాగాయి. ఇప్పుడు కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా పర్యటనతో మరింత హీటెక్కాయి. రప్పా రప్పా రాజకీయాలు నడుస్తున్నాయి. పుష్ప సినిమాలో డైలాగులు నేరుగా పొలిటికల్ స్క్రీన్ పై ప్రత్యక్ష్యమవుతున్నాయి. మాటల యుద్ధం మొదలయింది. ఇద్దరు ఎవరికి వారు తగ్గేదిలేదు అన్నట్లుగానే చంద్రబాబు, జగన్ వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా యువతను ఆకట్టుకునేందుకు ఇలాంటి నినాదాలతో నేతలు ముందుకు వెళుతున్నారా? అన్నఅనుమానం అందిరిలోనూ కలుగుతుంది.

**సోషల్ మీడియావార్...**

జగన్ పల్నాడు జిల్లాలో పర్యటనలో ఇద్దరు మరణించారని, వారి మృతి జగన్ కారణమని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు కందుకూరులో,గుంటూరులో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో అమాయకులు మరణించిన విషయాన్ని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియా పోస్టుల ద్వారా గుర్తు చేస్తున్నారు. నాడు ఇరుకు సందుల్లో పెట్టి జనం వచ్చారని నమ్మించే ప్రయత్నం చేయబట్టే కందుకూరులో అంత మంది మరణించడానికి కారణమని నాడు అధికారంలో ఉన్న వైసీపీ చెప్పి రాష్ట్రమంతటా సభలు, సమావేశాలపై ఆంక్షలు విధిస్తే, నేడు జగన్ పర్యటనపై ఆంక్షలు విధిస్తూ మూడు వాహనాలకు, వందమందికిమించి వెళ్లడానికి వీలు లేదని చెబుతోంది.

**అధికారంలో ఎవరున్నా...**

నాడు జగన్ అయినా నేడు చంద్రబాబు అయినా ఒకటే లక్ష్యం. సభలకు, సమావేశాలకు, పర్యటనలకు ఎక్కువ మంది జనం వచ్చినట్లు కనపడితే అది సామాన్య ప్రజలపై ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన కట్టడి చేయడానికి కారణమంటున్నారు. ప్రధానంగా ప్రధాన మీడియా మరుగున పడిపోయి సోషల్ మీడియా విస్తృతంగా పెరిగిన నేటి కాలంలో పర్యటనలకు హైప్ రావడం ఇష్టం లేకనే ఇలాంటి అనవసర ఆంక్షలు పెడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నాడు జగన్ ఏపీలో రాజకీయ సభలు, సమావేశాలకు ఏకంగా ఒక జీవోను విడుదల చేశారు. దానిపై అప్పట్లో చంద్రబాబు న్యాయపోరాటం చేశారు.

# లబ్బూరు పిహెచ్సిలో 23న నేత్ర వైద్య శిబిరం

- **కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కంటి శస్త్రచికిత్సలు ఉచితంగానే చేయబడును.**
- **లబ్బూరు ప్రాథమిక వైద్యాధికారి శ్యాంప్రసాద్.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 20.** అల్లూరి జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఈనెల 23 తేదీన సోమవారం నిర్వహిస్తున్నమని వైద్య అధికారి శ్యాంప్రసాద్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలో గల జోలాపుట్ పంచాయితీ, లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అల్లూరి జిల్లా అందత్వ నివారణ సంస్థ, శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత నేత్ర శిబిరానికి వచ్చేవారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారన్నారు. కంటి వైద్య సేవలు పరీక్షలు చేసిన అనంతరం ఆపరేషన్ అవసరమైతే అదేరోజు మధ్యాహ్నం పుష్పగిరి కంటి ఆసుపత్రికి వారి బస్సులోనే రాకపోకలు ఉచితంగానే తీసుకొని వెళ్లడం, రావడం జరుగుతుందన్నారు. శస్త్ర చికిత్స అయ్యేంత వరకు వసతి బోజన సదుపాయం కల్పిస్తున్నమన్నారు. ఆపరేషన్ అవసరమైన వారు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తామలిక్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# నేడు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- జిల్లా వ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయ, మండలాల పరిధిలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాలి
- యోగాంధ్ర కార్యక్రమానికి 7.72 లక్షల మంది రిజిస్ట్రేషన్
- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, అనకాపల్లి, జూన్ 20 :**
నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ/వార్డు సచివాలయలు, మండలలు, జిల్లా కేంద్రంలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శనివారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యలయం సమావేశంమందిరంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య, జిల్లా యోగాంధ్ర సమన్వయ అధికారి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె మనో రామ తో కలిసి రేపు శనివారం ఉదయం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ/వార్డు సచివాలయలు మరియు మండలాలలో 4,698 వేదికల వద్ద జరగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నద్ధత, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నద్ధత, జిల్లాలో ఏర్పాట్లు, యోగా ట్రైనర్స్ కు, యోగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ల పంపిణీ, ఫేజ్-3 యోగా శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసుకోవడం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపు శనివారం ఉదయం విశాఖపట్నంలో నిర్వహించే 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నారన్నారు. అదే సమయంలో జిల్లా వ్యాప్తంగా మండల మరియు మున్సిపాలిటీ, వార్డు/ గ్రామ సచివాలయాలు పరిధిలో ముందుగా గుర్తించి నమోదు చేసిన 4,698 వేదికలలో 8 లక్షల మంది యోగాభ్యాసన కార్యక్రమంలో పాల్గొ నేలా చూడాలని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ, వార్డు సచివాలయాల సుబ్బంది, స్వయం సహాయక బృందం సభ్యులు, ఉపాధి హామీ పథకం కూలీలు, ఆశ వర్కర్లు , పాఠశాల , కళాశాల విద్యార్థులు, సాధారణ ప్రజలను పెద్దఎత్తున భాగస్వామ్యం చేసి యోగాంధ్ర కార్యక్రమన్ని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఇంత వరకు యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి సుమారు 7, 72, 812, మంది పేర్లను నమోదు చేసుకున్నారన్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనర్లుకు, పాల్గొన్నావారికి సర్టిఫికెట్ అఫ్ ఎక్సలెన్స్, పార్టిసిపేట్ సర్టిఫికెట్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలకు సంబంధించి సంబంధిత అధికారులు అందరు అప్రమత్తమత్తతో వ్యవహారించి అనకాపల్లి జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవం తంగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య, జిల్లా యోగాంధ్ర సమన్వయ అధికారి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె మనో రామ, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపాల్ కమీషనర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గిన్నీస్ రికార్డ్ సృష్టించేలా 108 నిమిషాల్లో ఒకేసారి 25వేల మంది విద్యార్థులు సూర్యనమస్కారాలు





- మనం గర్వపడాల్సిన రోజు, యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసింది
- 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడం వరల్డ్ రికార్డ్
- మోదీ కి కానుకగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇచ్చాం
- జూన్ 21 తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకరోజు యోగా
- చంద్రబాబు నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదలతోనే ఈ స్థాయికి వచ్చాను
- విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిం చిన యోగా కార్యక్రమంలో మంత్రి లోకేష్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 20 :** మనం గర్వపడాల్సిన రోజు అని, యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసిందని, ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేనివి ధంగా 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్యనమస్కారాలు చేసి చరిత్ర సృష్టించారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఈ నెల 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో నిర్వహించిన యోగా కార్యక్రమం లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిన్నీస్ రికార్డ్ సృష్టించేలా 25 వేల మంది అల్లూరి జిల్లా గిరిజన విద్యార్థులు 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఈ రోజు గిరిజన విద్యార్థులను చూస్తుంటే నాకు గుర్తుకువచ్చేది కమిట్ మెంట్, పట్టుదల. 108 నిమిషాల్లో 108 సూర్యనమస్కారాలు మీరు ఆనాడు చేసినప్పుడు మేం అందరం ఆశ్చర్య పోయాం. అంటే ఒక్క పిలుపుతో మీరంతా కష్టపడి దేశంతో పాటు ప్రపంచం మనవైపు చూసేలా చేసినందుకు ప్రభుత్వం తరపున మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడం వరల్డ్ రికార్డ్ మనం గర్వపడాల్సిన రోజు. యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసిన రోజు. ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఈ రోజు మన గిరిజన విద్యార్థులు చరిత్ర సృష్టించారు. దాదాపు 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడం ఇదొక వరల్డ్ రికార్డ్. దీనిని రేపు ప్రకటిస్తారు. ఇక్కడున్న పిల్లలందరికీ గౌరవ ప్రధాని తరపున, ముఖ్య మంత్రి తరపున శుభాకాంక్షలు తెలియజే స్తున్నా. విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకునే అవకాశం ఇవ్వాలని, ఎన్నడూ జరగని విధంగా చేసి చూపిస్తామని ప్రధాని ముఖ్యమంత్రి కోరడం జరిగింది. దీంతో ఎన్నడూ లేనివిధంగా 5 లక్షల మంది రేపు యోగాంధ్రలో పాల్గొని గిన్నీస్ రికార్డ్ సృష్టించబోతున్నారని తెలియజేస్తున్నా, చంద్ర బాబు నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదలతోనే ఈ స్థాయికి వచ్చాను,యోగా అనేది కేవలం ఆసనాలు కాదు.. మన జీవన విధానం. మనందరికీ క్రమశిక్షణ నేర్పేది. నేను కూడా మీ వయసులో ఉన్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు నాతో యోగా చేపించేవారు. ఉదయం మేల్కోవాలంటే ఆయనను తిట్టుకునేవాడిని. ఆయన నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదలతోనే ఈ రోజు నేను ఈ స్థాయికి వచ్చాను. అదే క్రమశిక్షణ, పట్టుదల మీ అందరిలో ఉంది. దీనిని మరువొద్దు. ఏ ఆశయాల కోసం మీరు ముందుకు వెళ్లాలనుకుంటున్నారో ఆ ఆశయాల కోసం నడవండి. విజన్ తో పనిచేయండి. మీరు ఏదైతే సాధించాలనుకు న్నారో ఆ శక్తి మనలో ఉంది. మనం అందరం కలలు కనాలి. మన కుటుంబం, గ్రామం, మండలం, నియోజకవర్గం, రాష్ట్రం, దేశాన్ని మార్చాలనే కలలు కనాలి. అందుకోసం కష్టపడి పనిచేయాలి. పట్టుదలతో పనిచేయాలి. ఏ ఆశయం పెట్టుకున్నామో దానిని సాధించాలని కోరుతున్నా. మంత్రి సంధ్యారాణి గారిని ఈ సభాముఖంగా అభినందిస్తున్నా. ఇది ప్రారంభం మాత్రమే. ఏ పట్టుదలతో విద్యార్థులు సూర్యనమస్కారాలు చేశారో మా అందరిపై బాధ్యత పెరిగింది. జూన్ 21 తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకరోజు యోగా

**వారానికి ఒకరోజు యోగా**

జూన్ 21 తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకరోజు యోగా చేసేలా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకోవడం జరిగింది. కలెక్టర్ దినేష్ కుమార్ గారిని కూడా నేను అభినందిస్తున్నా. ఏడాది కాలంగా విద్యార్థులతో అద్భుతంగా ప్రాక్టీస్ చేయించారు. మాస్టర్ గారు కూడా పట్టుదలతో శిక్షణ ఇచ్చారు. ఈ రోజు విద్యార్థులు చరిత్ర సృష్టించారు. ఇందుకు విద్యార్థులందరికీ నా కృతజ్ఞతలు. మనం గర్వపడాల్సిన రోజు. మోదీ కి కానుకగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇచ్చాం,ఆంధ్రులుగా మన కోరికలన్నీ ప్రధాని తీరుస్తున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపారు. విశాఖకు రైల్వే జోన్ కోరితే రైల్వే జోన్ ఇచ్చారు. ఆగిన ప్రజారాజధాని అమరావతి పనులు ప్రారంభిం చారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఎన్టీపీసీ లాంటి సంస్థలు కావాలని అడిగితే ఇచ్చారు. ఏపీ అన్నా, విశాఖ అన్నా ప్రధాని గారికి చాలా ప్రేమ. ఏడాదిలో రెండో సారి ప్రధాని విశాఖ వస్తున్నారు. ఆయనకు ఒక కానుకగా ఈ రోజు మనం అందరం గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇచ్చాం. దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడు, మిమ్మల్నందరినీ చూస్తుంటే మా అబ్బాయి దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడు. మీ అందరిలో ఉన్న క్రమశిక్షణ, పట్టుదలను దేవాన్ష్ కు నేర్పించాల్సి న అవసరం ఉంది. మాస్టర్ గారు ఏ ఆదేశాలైతే ఇచ్చారో క్రమశిక్షణ, పట్టుదలతో పాటించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారని, దేశానికే దిశానిర్దేశం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, సీఎస్ విజయానంద్, యోగాంధ్ర నోడల్ అధికారి ఎం.టి కృష్ణబాబు, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్య సహకారంతోనే విజయవంతం





**11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం ఏర్పాట్లు పూర్తి.**

**పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 20:** విశాఖ వేదికగా యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా జూన్ 21 శనివారము ఉదయం విశాఖ బీచ్ ప్రాంతము లలో నిర్వహిస్తున్న 11వ అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లలో ప్రజలకు కల్పించే వసతులు, మౌలిక సదుపాయాలు పూర్తయ్యాయని పురపాలక పట్టణా భివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురే ష్ కుమార్, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి. సంపత్ కుమార్ , జీవీఎంసీ కమిషనర్ కేతన్ గర్గ్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర లతో కలసి విశాఖ ఆర్కే బీచ్ యోగ ప్రధాన వేదిక నుండి జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వరకు యోగ దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్ల ను , యోగా క్రియల కంపార్ట్మెంట్ లను పరిశీలించారు. మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ ఆర్కే బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు 26 కిలోమీటర్ల పొడవునా, పరిసర ప్రాంతాల్లో యోగ క్రియల కొరకు ప్రజల కోసం ఏర్పాటుచేసిన మొత్తం 326 కంపార్ట్మెంట్లలో అన్ని వసతులతో కూడిన సదుపాయాలను పూర్తి చేసామని తెలిపారు. అలాగే ప్రజల సౌకర్యార్థమై అవసరమగు తాగునీరు సమృద్ధిగా ఏర్పాటు చేయాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పారిశుద్ధ్య కార్మికులచే తొలగించే ఏర్పాట్లు చేయాలని, ఏర్పాటుచేసిన కంటైనర్ మరుగుదొడ్లను స్వయంగా పరిశీలించి మరుగుదొడ్లలో నిరంతరం నీటి సదుపాయం ఉండేలా చర్యలు చేపట్టాలని , ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాలంకరణలో అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు కేంద్ర ,రాష్ట్ర మంత్రులు ,ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు , అధిక సంఖ్యలో ప్రజలు యోగాక్రియలో స్వయంగా పాల్గొంటున్నందున పూర్తిచేసిన ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని జీవీఎంసీ కమిషనర్ కు మంత్రి సూచించారు. యోగాంధ్ర లక్ష్యంగా విశాఖ లో జరుగుచున్న ఈ కార్యక్రమానికి దాదాపు 5 లక్షల మంది ప్రజలు యోగ క్రియలలో పాల్గొంటున్నారని ఇది ప్రజాప్రతినిధులు ,అధికారులు, ప్రజల భాగస్వామ్య సహకారంతోనే విజయవంతం అవుతుందని తెలిపారు. యోగాంధ్ర లక్ష్యంగా విశాఖ చరిత్రను గిన్నిస్ బుక్ లో స్థానం సాధన దిశగా 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలను విశాఖలో నిర్వహించడం జరుగుతున్నందున ఈ కార్యక్రమం జయప్రదం చేసేటట్లు అధికారులు అవసరమగు చర్యలు చేపట్టాలన్నారు . తదుపరి షిప్పులు పై యోగా క్రియలు కొరకు సముద్ర తీరానికి చేరుకున్న షిప్ లను మంత్రి తిలకించారు .

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులు,ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యోగు లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసిన నర్సీపట్నం జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర...



**నాతవరం,పెన్ పవర్ (జూన్ 20)**రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర శుక్రవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువతో సత్కరించారు. అనంతరం మంత్రి మనోహర్ తో నర్సీపట్నం నియోజకవర్గ పార్టీ విషయాలపై కొద్ది సేపు చర్చించారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతంకు తీసుకోవాల్సిన చర్యలను మనోహర్ సూచించినట్లు సూర్యచంద్ర చెప్పారు.

## గురుకుల కళాశాలల్లో సీట్లు పెంపునకు చర్యలు తీసుకోవాలి

జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 20:**గిరిజన విద్యార్థులకు గిరిజన గురుకుల కళాశాలల్లో ఎక్కువ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం ఇంటర్మీడియట్ స్థాయిలో అదనపు సీట్లు కేటాయించాలని జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి ప్రభుత్వాన్ని కోరారు.గురుకుల విద్య సంస్థలపై గిరిజన విద్యార్థుల ఆసక్తి రోజు రోజుకు పెరుగుతుండగా, వారికి అందుబాటులో సీట్ల కొరత తలెత్తుతోందని ఆమె అన్నారు. ప్రతీ ఆసక్తిగల గిరిజన విద్యార్థికి ఈ సంస్థల్లో విద్యా అవకాశాలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆమె విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, ఏకలవ్య మోడల్ స్కూల్‌లు, కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు) వంటి పాఠశాలల్లో కూడా సీట్లు పెంచి, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేయూత ఇవ్వాలని ఆమె కోరారు. ప్రభుత్వ అధికారులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తక్షణమే చర్యలు చేపట్టాలని టిఎన్ఎస్ఎఫ్ తరపున ముక్కలి కళ్యాణి డిమాండ్ చేశారు.

## రెవెన్యూ డే వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**గుమ్మలక్ష్మీపురం జూన్ 20. పెన్ పవర్.** మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయంలో శుక్రవారం నాడు ఎమ్మార్వో అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా రెవెన్యూ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ఈ కార్యాలయం ద్వారా మండల ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న రెవెన్యూ సిబ్బందికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. సీనియర్ రెవెన్యూ ఉద్యోగి పువ్వుల పెంటయ్య ను సాలువ తో సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శనరావు, ఏఎంసీ చైర్ పర్సన్. కద్రక కళావతి, గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు, గిరిజన నాయకులు నిమ్మక సింహాచలం, చెముడుగూడ ఎంపీటీసీ.మండంగి రమణ, రెల్ల సర్పంచ్ మండంగి శంకర రావు.రెవెన్యూ.ఎం.పీ.డీ.వో. మరియు పంచాయితీ సిబ్బంది. అలాగే సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## చిరుమాను చెట్టు నుంచి జారి పడిన యువకుడు మృతి



**కొయ్యూరు, పెన్ పవర్, జూన్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం మంప పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బూదరాళ్ల పంచాయతీ, బాలరేవుల గ్రామానికి చెందిన మెట్టడం రాజుబాబు (31) అనే యువకుడు తేనె కోసం చిరుమాను చెట్టెక్కిన సమయంలో ప్రమాదవశాత్తు జారి పడటంతో తీవ్ర గాయాలవల్ల మృతి చెందాడు. ఈ ఘటన జూన్ 11న రాత్రి 8:00 గంటల సమయంలో జువ్వరేవుల కొండ ప్రాంతంలో జరిగింది. తేనె పట్టు కనిపించడంతో చెట్టెక్కిన రాజుబాబు, కాలుజారి కిందపడిపోయారు. దీంతో ఆయన తల వెనుక భాగానికి, నడుము భాగానికి తీవ్ర గాయాలు అయ్యాయి.సంఘటనా స్థలానికి చేరుకున్న గ్రామస్తులు మెట్టడం పండు దొర, పోయివా నాగేశ్వరరావు, రామారావు, పలాస వెంకట్రావులు బాధితుడిని ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం అతని అన్న మెట్టడం కృష్ణ అంబులెన్స్ ద్వారా రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి, తరువాత విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు.అయితే, చికిత్స పొందుతున్న రాజుబాబు జూన్ 19వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై రాజుబాబు కుటుంబ సభ్యులు ఎలాంటి అనుమానం లేదని పేర్కొన్నారు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనగా భావిస్తున్నామని తెలిపారు.ఈ మేరకు మృతుని అన్న మంప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసును నమోదు చేసిన ఏఎస్ఐ జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం నేతృత్వంలో దర్యాప్తు కొనసాగుతోంది. సీఐ కొయ్యూరు ,ఎస్ఐ ఆదేశాల మేరకు విచారణ కొనసాగుతున్నది.

# జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ ఆలయంలో పూజలు



ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాదం



**బిమిలి ,పెన్ పవర్, జూన్ 20 :**మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గా లమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీవిశ్వావసు నా మ సంవత్సరం గ్రీష్మ ఋతువు జ్యేష్ట మాసం కృష్ణ పక్షం దశమి శు క్రవారం సందర్భంగా ఉద యం అమ్మవారికి నిత్య అర్చనలతో ప్రారంభమై కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు నిర్వహిం చి కర్పూర హారతి నీరాజన మంత్ర పుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశా రు సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యే కంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యక పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పిం చి కర్పూర హారతి సమర్పించి భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేశారు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో దీపారాధన సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎండాడ వాస్త వ్యులు వెంకట సుబ్బరాజు, లక్ష్మి దుర్గా దంప తులు మరియు పి.యం.పాలెం వాస్తవ్యులు జగన్నాధ వర్మ, దీప్తి దంపతులు ఏర్పాటు చేసిన పులిహోర, తీపి బూంది ప్రసాదాలు అమ్మవారికి నివేదించి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు ప్రతీ శుక్రవారం కనీసం వంద మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సంకల్పంలో భాగంగా ఈరోజు శుక్రవారం చంద్రంపాలెం వాస్తవ్యులు రిటైర్డ్ ఆర్.టి.సి. ఎంప్లాయ్ వై.యన్.రావు, వరలక్ష్మి దంపతులు కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయం తో ఆలయంలో (200) రెండు వందల మంది భక్తులకు, పేదలకు అన్న ప్రసాదం (అన్నసంత ర్పణ) నిర్వహించారు.

ఈ కార్య క్రమంలో ఈరోజు అన్న ప్రసాదం ధాత వై.యన్.యన్. రావు, ఆర్.టి.సి.రిటైర్డ్ డి .ఎం శ్రీనివాసరావు, శ్రీదుర్గాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాస రావు, జాయింట్ సెక్రటరీ పిళ్లా మోహన్ శివకృష్ణ, సభ్యులు పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిళ్లా సన్యాసిరావు, మరుపిల్లి ఆనంద్, కేశనకుర్తి అప్పారావు, పిళ్లా రాజు, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా సత్యన్నారా యణ ముఖ్య సభ్యులు పిళ్లా పోతరాజు, పిళ్లా అప్పారావు, పి.వెంకటరమణ, పిళ్లా అప్పన్న, బొల్లు అప్పారావు, పిళ్లా రాజు, సుందర శ్రీను, పిళ్లా తమ్మ నాయుడు, యస్.శ్రీను, పోతిన రాంబాబు, పి.యల్.యన్.గుప్తా, ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణారుణ పతాకాలతో మావోయిస్టు అరుణ వీడ్కోలుయాత్ర





- ఘన నివాళి అర్పించిన వామపక్ష పార్టీలు
- ప్రజాసంఘాలు
- ప్రముఖులలోవీక్షణం పత్రిక సంపాదకులు ఎన్ వేణుగోపాల్
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణమూర్తి
- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్


**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 20 :**మావోయిస్టు పార్టీలో మూడు దశాబ్దాలకు పైగా పనిచేసి ఆదివాసీల, పీడిత ప్రజల అభిమానా న్ని గడించి అటవీ ప్రాంతంలో పనిచేస్తున్న చైత న్య అలియాస్ మావోయిస్టు అరుణను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న కగార్ ఆపరేషన్ బలిగొన్న విషయం విదితమే. రంపచోడవరంలో ఏరియా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించి భౌతికాయాన్ని బంధువుల కు అప్పగిస్తే పెందుర్తి మండలం కరకవానిపాలెం లో ఈ రోజు కుటుంబ సభ్యులు,అమరుల బంధుమిత్రులు కమిటీ అంతిమ వీడ్కోలు విప్ల వ సాంప్రదాయంలో ఉత్తేకరంగా నిర్వహించారు.

కరకావాని పాలెం శివారులో టెంట్ వేసి 3 గంట ల పాటు సభ నిర్వహించారు. వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్ వేణుగోపాల్ మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు మార్చి 2026 లోపు మావోయిస్టులందరినీ నిర్మూలిస్తామని చెప్పే అధికారాన్ని ఏ చట్టము ఇవ్వలేదని, ప్రజ లు చైతన్యవంతులై ఈ నేరపూరిత విధానాల ను ప్రశ్నించాలని కోరారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి మాట్లా డుతూ కగార్ ఆపరేషన్లు, హత్యలు ఉద్యమా లను నిర్మూలించలేవని చరిత్ర అనేక సార్లు రుజువు చేసిందని, శ్రీకాకుళం సాయిధ రైతాంగ పోరాటాన్ని నాడు అణిచి వేసామని నక్సలిజా న్ని నిర్మూలించామని ముఖ్యమంత్రి వెంగళరా వు ప్రకటించాడని, కానీ ప్రజలకు కష్టాలు బాధ లు ఉన్నంతవరకు విప్లవోద్యమాలు విస్తరించి కొనసాగుతూ ఉంటాయని పాలకులు గ్రహించా లని చెప్పారు. సి పిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లా డుతూ కామ్రేడ్ అరుణ గాజర్ల రవి నంబాల కేశవరావు లాంటి తమ ప్రాణ త్యాగాల ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేకమైన వ్యతిరేక నిర్ణయా లకు తలవంచేది లేదని నిరూపించారని అన్నా రు వారి కుటుంబాలు కూడా వారి బంధువులైన మావోయిస్టులను లొంగదీసుకోవడానికి ప్రయ త్నం చేసినప్పుడు స్థిరమైన దృఢమైన వైఖరుల ను ప్రదర్శించారని అవి ఆదర్శవంతమైనవని అన్నారు,వక్తలందరూ ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల నివాస ప్రాంతాలను , జీవనోపాధు లను దెబ్బతీసే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తు న్నాయని విమర్శించారు. ఆదివాసుల మావో యిస్టుల హత్యలను తక్షణమే ఆపివేసి శాంతి చర్చలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేట్ల కు అడవులను కట్టబెట్టే విధానాలను విడనాడా లని డిమాండ్ చేశారు.తదనంతరం అరుణ పతాకాల రెపరెపలతో కరకవాని పాలెంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ప్రజా కళామండలి అరుణోదయ కళాకారులు తమ విప్లవ గేయా లతో ఉగ్రూతలూగించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ విశాఖ విజయ నగరం జిల్లాల ఏరియా కమిటీ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్య దర్శి రెహమాన్, అమరుల బంధుమిత్రుల కమిటీ రాష్ట్ర కార్యదర్శి పద్మ కుమారి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఏ విమల, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటలక్ష్మి, మహిళా చేతన అధ్యక్షులు కే పద్మ, చైతన్య మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు కే లలిత, రాజకీయ ఖైదీల విడుదల కమిటీ ప్రతినిధి కే పద్మ, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు టి శ్రీరామ్మూర్తి, దళిత విముక్తి కన్వీనర్ యస్ వి రమణ మాట్లాడి నివాళి అర్పించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి ఏడుకొండలు బి రామకృష్ణ తదితరులు డప్పు దరువులతో ఆట పాటలతో నివాళి అర్పించారు.

## కొంగపాకలు,గంగవరం గ్రామాలలో దర్తి అబ జన్ బగీదరి అభియాన్ కార్యక్రమం





ప్రజలకు అవగాహన కల్పించిన ఎంపీపీ,అధికారులు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీలో కొంగ పాకలు, గంగవరం గ్రామాలలో స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు ఆధ్వర్యంలో ఎంపీపీ బోయిన కుమారి, ప్రత్యేక అధికారి గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు పర్యవేక్షణలో జన జాతీయ గౌరవ వర్ష్ వేడుకలలో భాగంగా దర్తి అబ జన్ బగీదరి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.ప్రతి ఆదివాసీ కుటుంబానికి పక్కా ఇల్లు, తాగునీటి సరఫరా, విద్యుత్, మరియు ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యం. ఆర్థిక స్వావలంబన కౌశల అభివృద్ధి, స్వరాజ్య ఉపాధి అవకాశాలు, మరియు వ్యవసాయ సహాయం ద్వారా ఆదివాసీ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం.విద్య మరియు ఆరోగ్యం ఆదివాసీ విద్యార్థులకు గుణాత్మక విద్య, స్కాలర్‌షిప్‌లు, మరియు ఆరోగ్య సేవలు అందించడం. మౌలిక సదుపాయాలు: ఆదివాసీ గ్రామాలకు పక్కా రోడ్లు, మొబైల్ కనెక్టివిటీ, మరియు ఆరోగ్య, పోషణ, మరియు విద్యా మౌలిక సదుపాయాలు అందించడం



కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోత దేముడు, ఎంపీటీసీ మాడి రామన్న పంచాయితీ కార్యదర్శి సిహెచ్ రాజ్యలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ పి.చిట్టి పడాల్,వైస్ సర్పంచ్ నారాయణ, కూటమి నాయకులు శోభ జగన్, పోతురాజు గోవిందరాజు,దొర, పేసా అధ్యక్షులు చిట్టిబాబు, గ్రామ పెద్దలు నాగేశ్వరరావు, పుల్లయ్య,బుజ్జి,ఆశ అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలు కనుగుణంగా సామరస్యం మరియు శాంతి కోసం యోగా

- యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితం



**బిమిలి,పెన్ పవర్, జూన్ 20 :**అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీ య యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా యోగాంధ్ర కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లక్ష్యాలు కనుగుణంగా సామర స్యం మరియు శాంతి కోసం యోగా అనే నినా దంతో కార్యక్రమాన్ని నిర్వహించినారు. అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీమంత్రి, ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా వలన శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగాభ్యాసము సులువైన సాధనమని శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కళాశాలలో యోగా భ్యాస ప్రదర్శన నిర్వహించినారు. అవంతి కళాశాలలో జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలను ప్రదర్శించారు. యోగాలో వివిధ యోగ భంగిమల ప్రాముఖ్యతను వివరిం చారు 2025 యోగాంధ్ర లక్ష్యాలను నొక్కి చెప్పారు. సమగ్ర ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు యోగాను వారి దినచర్యలో భాగంగా చేర్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , కళాశాల డైరెక్టర్ డా. ఏ. చంద్రశే ఖర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్ , ఫిజికల్ డైరెక్టర్స్, అధ్యాపకులు, భోదన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## డీఐజీ, ఎస్పీ సూచనలు మేరకు..

- యోగాంధ్ర - 2025 కార్యక్రమానికి సంబంధించి ట్రాఫిక్ ఏర్పాట్లు ఏర్పాట్లపై





**విశాఖపట్నం, పెన్ పవర్, జూన్ 20 :** యోగాంధ్ర – 2025" కార్యక్రమం నేపథ్యంలో, విశాఖలోని పీ.ఎం. పాలెం, ఎన్.వి.పి లా కాలేజ్, పనరోమా హిల్స్, ఆదానీ హిల్ పాయింట్‌ల వద్ద ట్రాఫిక్ మరియు భద్రతా ఏర్పాట్లను పరిశీలించేందుకు డీఐజీ విజయరావు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. బస్సులను నిర్దేశిత ప్రదేశాల్లో క్రమబద్ధంగా పార్క్ చేయాలని, విద్యార్థులు మరియు ప్రజలు తమ తమ కంపార్ట్మెంట్లకు సులభంగా చేరుకునే విధంగా మార్గాలు ఏర్పాటుచేయాలని, ట్రాఫిక్ మరియు భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదనంగా, అధికారులు మరియు సిబ్బంది పరస్పర సమన్వయంతో, పూర్తి ప్రణాళికతో, నిర్వాహక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

# యోగాంధ్ర హాజరు లక్ష్యాన్ని మించాలి





మంత్రి సవిత, చీఫ్ విప్ జీవీ, ఎమ్మెల్యే గంటా

**భీమిలి, పెన్ పవర్,జూన్ 20** :భీమిలి నుంచి లక్ష్యానికి మించి యోగాంధ్రకు జనం తరలి వచ్చేట్టు చూడాలని మంత్రి సవిత, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. భీమిలి టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరోగ్యం కోసం అందరూ యోగాను జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. యోగాంధ్రకు 5 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నప్పటికీ.. ప్రజల స్పందన చూస్తుంటే అంతకు మించి రావచ్చని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో బస్సుల్లో జనసమీకరణ చేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఒక్కో బస్సుకు ప్రభుత్వం తరపున ముగ్గురు.పార్టీ తరపున ముగ్గురు సహాయకులుగా అందుబా టులో ఉంటారని తెలిపారు. భీమిలి నియోజక వర్గం నుంచి 60 వేల మందికి తక్కువ కాకుండా జన సమీకరణ జరగాలన్నారు. నిర్దేశించిన కంపార్ట్ మెంట్లకు తెల్లవారు జామునే చేరుకోవా లని కోరారు. అనంతరం భీమిలి.చేపలుప్పా డ.లా కాలేజీ.తదితర ప్రాంతాల్లో యోగాంధ్ర ఏర్పాట్లను పరిశీలించారు.

## బలపం పంచాయతీలో ఉపాధ్యాయుడు లేని పాఠశాల

- గిల్లాల బంధ గ్రామంలో ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు రాక, ఇంటి బాట





**చింతపల్లి పెన్ పవర్ జూన్ 20 :-** చింతపల్లి మండలం బలపం పంచాయతీ పరిధిలో గిల్లాల బంధ ప్రాథమిక పాఠశాలలో మాత్రం ఇప్పటికీ తరగతులు ప్రారంభం కావడం లేదు.వేసవి సెలవులు ముగిశాక పాఠశాలలు తిరిగి ప్రారంభమై దాదాపు పది రోజులు గడుస్తున్నా, ఈ పాఠశాలలో 12 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల నియామకం జరగకపోవడం గమనార్హం.ఉపాధ్యాయులు లేని పరిస్థితిలో విద్యార్థులు మట్టినేలపై కూర్చుని, ఉపాధ్యాయులు వస్తారన్న ఆశతో రోజూ పాఠశాల బాట పడుతున్నారు. తాళపు తలపందిరిలో, కనీస వసతుల్లేని ఈ పాఠశాలలో విద్యార్థులు ఎదురుచూపుల్లో నిలిచిన దృశ్యం హృదయాన్ని కలచివేస్తోంది.గతేడాది ఈ పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసిన ఉపాధ్యాయురాలు ప్రభుత్వం ఆమోదించకపోవడంతో తొలగించబడి, ఇప్పటివరకు కొత్తగా ఎవరినీ నియమించకపోవడంతో ఈ స్థితి నెలకొందని స్థానికులు తెలిపారు.ఇక ప్రభుత్వం ఒకవైపు 'మనం బడి %-% నాడు%-%నేడు' వంటి పథకాల ద్వారా విద్యను అభివృద్ధి చేస్తామని చెబుతుండగా, మరోవైపు ఈ మారుమూల గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు ఆ పథకాల ఫలమును ఆస్వాదించలేకపోతుండటం దురదృష్టకరం.గిల్లాల బంధతో పాటు కుడుముల, కోరుకొండ వంటి పాఠశాలల్లో కూడా ఇలాంటి సమస్యలు ఉలిక్కిపడేలా చేస్తున్నాయి.పిల్లల భవిష్యత్తు దెబ్బతినకూడదు వెంటనే ఉపాధ్యాయుడిని నియమించాలి" అంటూ గ్రామస్తులు, తల్లిదండ్రులు విద్యాశాఖను కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే పోరాటానికి సిద్ధమవుతున్నామని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు.

## పుస్తకావిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజు





**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 20 :** జగన్ నమ్మకం..చంద్రబాబు మోసం అనే పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు పలువురు పాల్గొన్నారు.

## వినాయక స్వామిని దర్శించుకున్న పెందుర్తి మాజీ ఎమ్మెల్యే





**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 20 :** పార్వతి తనయుడు, ప్రథమ పూజితుడు శ్రీ వినాయక స్వామివారిని పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ దర్శించుకున్నారు. పెందుర్తి మండలం, రాజయ్యపేట గ్రామంలో శ్రీ వినాయక స్వామివారి 14వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మధుపడ నాగమణి, అంజి, యువజన విభాగా అధ్యక్షులు మొల్లంపాక దిలీప్ కుమార్, నక్క మహేష్, సర్ప గోవింద్, పిల్ల సాయి సీతారం పాత్రుడు, రాయవరపు జగన్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పలువురు పాల్గొన్నారు.

## మోడీకి జగన్ ముమ్మాటికి దత్తపుత్రుడే



- యోగాంధ్ర కోసం విశాఖ వచ్చే ప్రధాని మోడీని డిమాండ్ చేస్తున్నాం
- ఈ సారైనా విభజన హామీలపై స్పష్టత ఇస్తారా ? లేదా ?
- ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెలు మండి పోతున్నాయి ?
- ఏ మొహం పెట్టుకొని రాష్ట్రానికి మోడీ వస్తున్నారు ?
- రఫ్ఫా రఫ్ఫా నరుకుతాం వ్యాఖ్యలను జగన్ సమర్థించడం దారుణం
- ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడుగా ఉండి సమాజానికి ఏం చెప్పదలుచుకున్నారు ?
- మోడీ మద్దతు తోనే జగన్ బహిరంగంగా ఇంత విచ్చలవిడిగా అరాచకాలు చేస్తున్నారు
- వివేక హత్య నే కాదు అన్ని విషయాల్లో జగన్ కి మోడీ సపోర్ట్ ఉంది
- వైఎస్ షర్మిలా రెడ్డి ఏపీ సి.సి చీఫ్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 20** :మోడీ విశాఖకు వస్తున్నారు,పోతున్నారు ప్రధాని కాబట్టి భద్రత దృశ్యా ఎవరు ప్రశ్నించడం లేదు కానీ ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెలు మండి పోతున్నాయి,ఏ మొహం పెట్టుకొని రాష్ట్రానికి వస్తున్నారు మోడీ విభజన హామీలు ఏమయ్యా యి హామీలు ఇచ్చి 10 ఏళ్లు దాటింది,తిరుపతి వేదికగా ప్రత్యేక హెూదా హామీ ఇచ్చారు,ప్రత్యేక హెూదా విభజన హక్కు హెూదా విషయంలో మోడీ చేసింది మోసం,కనీసం మోడీ నుంచి స్పందన లేదు,మోడీ మోసం చేస్తున్న కూడా బాబు,పవన్ మద్దతు ఇస్తూనే ఉన్నారు, పోలవ రం మీద కూడా మోడీ మోసం చేశారు ఎత్తు తగ్గించి ప్రాజెక్ట్ ప్రాణం చేశారు,45 మీటర్ల నుంచి 41 తగ్గించి మోసం చేశారు,పోలవరం ఎత్తు తగ్గిస్తే ఆది ప్రాజెక్ట్ కాదు.ఎత్తు తగ్గిస్తే ఆది బ్యా రేజి అవుతుంది.విశాఖ స్టీల్ విషయంలో మోస మే ప్రైవేటీకరణ లేదు అని.ప్లాంట్ ను అమ్మేస్తు న్నారు,ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయంలో మార్పు లేదని అంటున్నారు ,ప్లాంట్ లో 4 వేల కార్మికు లను తొలగించారు,రాజధాని కడతామని అప్పులు ఇస్తున్నారు,అప్పులతో రాజధాని కట్టాల్సిన అవసరం ఏంటి మోడీ మోసం చేస్తున్నా.వెన్నుపోటు పొడుస్తున్నా బాబు పవన్ మద్దతు ఇస్తున్నారు,ఉత్తరాంధ్ర కి ప్రత్యేక ప్యాకేజీ అంటూ మోసమే ప్రజల సమస్యల పట్టింపు లేకుండా.యోగాంధ్ర అవసరమా,
జగన్ మాటలు చాలా దురదృష్టకరం,వైసిపి పార్టీకి నాయకుడిగా ఉండి ఇలా మాట్లాడకూ డదు ఇవి రెచ్చగొట్టే, హింసాత్మక వ్యాఖ్యలు – నరుకుతాం, సంపుతాం, బట్టలు ఊడదీస్తాం అంటూ జగన్ మాట్లాడటం ఏంటి ? ఇది మంచి పద్ధతి కాదు జగన్ కి మోడీ సపోర్ట్ ఉంది,వివేక హత్య నే కాదు అన్ని విషయాల్లో సపోర్ట్ ఉంది అందుకే ఆయన ఏమి చేసినా చెల్లుతుంది
అందుకే బహిరంగంగా జగన్ విచ్చలవిడిగా ఉన్నారు.



## శ్రీశ్రీశ్రీ విగ్నేశ్వర శిరిడి సాయి దేవాలయ 15 వ వార్షికోత్సవం

మహా అన్నసమారాధన లో పాల్గొన్న టిడిపి యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నంజూన్20:**ఆరిలోవ 12 వ వార్డు లీలా సుందరయ్య నగర్ లో శ్రీ విఘ్నేశ్వర అభయాంజనేయ దత్తాత్రేయ సహిత శిరిడి సాయి దేవాలయ15 వ వార్షికోత్సవం మూడు రోజులుగా ప్రత్యేక పూజలు హెూమం, సాంస్కృతిక కార్యక్రమాలు

మహా అన్న సమారాధన కార్యక్రమం అనంతరం స్వామివారి పల్లకి సేవ తిరువీధి కార్యక్రమం నిర్వహించామని అన్న సమారాధన కార్యక్రమానికి టిడిపి యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర ముఖ్య పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారని గ్రామ అధ్యక్షులు మరియు విశాఖ జిల్లా పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు తెలిపారు.

స్వామివారి 15వ వార్షికోత్సవ సందర్భంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి గ్రామ ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు పూడి శ్రీనివాసరావు,బండారు శంకర్రావు,చప్ప సూర్య కుమార్,కర్రి కృష్ణ,వేమలి ఈశ్వరరావు,పందిరి నర్సింగు, నిరుజోగి అవతారం,శిమ్మ అప్పన్న,బండారుసన్యాసిరావు.వరి సన్యాసప్పడు,పాసిలి సన్యాసినాయుడు,రొంగలి సూర్యారావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 33 వ వార్డు 37వ వార్డుల్లో యోగాంధ్ర అవగాహన ర్యాలీ

- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్,ఫ్లోర్ లీడర్ శ్రీమతి వసంతలక్ష్మి కూటమి నాయకులు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 20** :యోగాంధ్ర విజయవంతం చేయాలని కోరుతూ 33 వార్డు లో మరియు 37 వార్డ్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా 33 వార్డు లో కుమ్మరి వీధి సచివాలయం ఉద్యోగులు మరియు ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ లో ఎమ్మెల్యే వంశీకృష్ణ జనసేన ఫ్లోర్ లీడర్ శ్రీమతి వసంత లక్ష్మి జీకే 33 వార్డు వీధులలో ప్రచారం నిర్వ హించారు. కార్యక్రమంలో 33 వార్డు టీడీపీ అధ్యక్షులు సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు చక్రవర్తి తిరుమల దేవి పలువురు నాయకులు పాల్గొన్నారు అనంతరం 37 వార్డ్ గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద నిర్వ హించిన యోగాంధ్ర జన సమీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడు తూ సౌత్ నియోజకవర్గానికి కేటాయించిన బాక్సులలో మాత్రమే చేరుకునేలా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమం లో జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంట్రాక్టు శివప్రసాద్ రెడ్డి కూటమి అధ్యక్షుకు రవి,చిన్న సీనియర్ నాయకులు తాతాజీ,రవికుమార్,జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు,ఏపిడి పద్మ సచివాలయ సిబ్బంది,ఆర్ పి లు,కూటమి నాయకులు పాల్గొన్నారు అనంతరం జగదాంబ జంక్షన్ వద్ద ఎస్ఆర్ షాపింగ్ మాల్ వెనుక ఫుడ్ స్ట్రీట్ లో శ్రీ లక్కీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఎమ్మెల్యే వంశీ శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సంద ర్భంగా నాణ్యమైన ఆహారంతో పాటు వినియో గదారుల ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా ఉన్న తమైన క్వాలిటీ తో రుచికరంగా తయారుచేసి మరిన్ని బ్రాంచీలు ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ కార్య క్రమంలో 30 కార్పొరేటర్ అప్పల రత్నం కూటమి 30 వార్డ్ అధ్యక్షులు యజ్ఞ శ్రీ,సీ.ఎం రమణ,జనసేన పార్టీ నేత ఉమ,సతీష్ పాల్గొన్నారు

## ప్రతిపక్ష నేతగా ప్రజల పక్షాన చేస్తున్న పోరాట తీరు నచ్చి జగన్మోహన్ రెడ్డి

- ఏ పోరాటం చేసిన ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారు
- మొన్నటి రోజున ప్రజల తరపున వెన్నుపోటు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూన్ 20** :పార్టీ అధినేత వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ప్రజల పక్షాన చేస్తున్న పోరాట తీరు నచ్చి జగన్మోహన్ రెడ్డి ఏ పోరాటం చేసిన ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారో అందరి చూస్తున్నారు అని అందులో భాగంగా మొన్న పొదలి లో కూడా పొగాకు రైతులను పరామ ర్శించడానికి జగన్ వెళ్ళినప్పుడు అక్కడ ప్రజల నుంచి జగన్ కు వచ్చిన విశేష ఆదరణ చూసి ఓర్వలేక టిడిపి గుండాలు దాడులు చేసి ఆ నెపని వైసిపి మీద పెట్టాలని చూసారు. అయినా సరే పొదలి లో జగన్ కు ప్రజలు ఏ విధంగా బ్రహ్మరథం పట్టారో మనందరికీ తెలుసు రాష్ట్రం లో జగన్ ఎక్కడికి వెళ్ళన ప్రజల నుండి జగన్ కు వస్తున్న స్పందన చూసి కూటమి ప్రభుత్వం ద్వేషం, అసూయ తో జగన్ ప్రజల్లో తిరగకుం డా చేయాలని ఉద్దేశంతో రెండు రోజుల క్రితం పల్నాడు జిల్లా రెంటపాళ్లలో పోలీసుల వేధింపు లకు బలైన ఉపసర్పంచ్ నాగమల్లేశ్వర గారి కుటుంబం న్నీ పరామర్శించడానికి వెళితే ఎక్కడా లేనివిధంగా అప్రకటిత కర్ఫ్యూ విధించి భారీగా పోలీసులు మోహరించి భారీ గేట్లు ఏర్పాటు చేసి కేవలం వంద మందితో మాత్రమే జగన్ పర్యటన చేయాలని ఆదేశించడం జరిగిందని అన్నారు అయినసరే పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపికి చెందిన కార్యకర్త ఆ పార్టీ మీద విసిగి చెంది ఏదో ఒక సినిమాకు సంబంధించిన డైలాగును పోస్టర్ గా చేసి చూపితే కుటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా కూటమి నాయకులు , పచ్చ మీడియా ఏది తప్పు జరిగినట్లు విష ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు టిడిపి సీనియర్ నాయకులు బుచ్చ య్యా చౌదరి చంద్రబాబు డైరెక్షన్లో ఒక అడుగు ముందుకేసి జగన్ గారు తల నరికితే తప్పేంటి అనే మాట్లాడడానికి మేము తీవ్రంగా ఖండిస్తు న్నాం లక్షలాది మంది జనాభిమానం ఉన్న జగన్ గారి పై మీరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన మీరు ఏమి చేయలేరని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అన్నారు. ప్రజల తరపున జగన్ చేస్తున్న పోరాట వలన మాత్రమే మీలో భయం ఏర్పడిందని మరి ముఖ్యంగా మొన్నటి రోజున ప్రజల తరపున వెన్నుపోటు అనే కార్యక్రమం జగన్ ఆదేశాలతో రాష్ట్ర మొత్తం కార్యక్రమం నిర్వహించరు కాబట్టే ఆ కార్యక్రమం కి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి అపూర్వ స్పందన వచ్చింది కాబట్టి ప్రజలు నుండి తిరు గుబాటు ఎదురవుతుందని గ్రహించి మాత్రమే మీ కూటమి ప్రభుత్వము తల్లికి వందనం పథకం అరకూర నిధులతో విడుదల చేశారని అన్నారు.

## జన్ జాతీయ గౌరవ అవగాహన సదస్సు రింతాడ సచివాలయంలో ఘనంగా







**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూన్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ సచివాలయంలో స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి ఆధ్వర్యంలో ఈఓపిఆర్డి పాపారావు పర్యవేక్షణలో జన్ జాతీయ గౌరవ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ సదస్సులో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ప్రజలకు సవివరంగా అవగాహన కల్పించారు.ప్రధానంగా అత్యంత వెనుకబడిన గిరిజన గుంపులు ( పివిటిజి) కోసం కేంద్రం చేపట్టిన పథకాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తూ పీఎం -జన్మన్ యోజన ద్వారా పీవీటీజీ కుటుంబాలకు ఉచితంగా ఇళ్ల నిర్మాణం.పీఎం -జల్ జీవన్ మిషన్ ద్వారా మంచినీటి సరఫరా.గరిబ్ కల్యాణ్ యోజన ద్వారా ఉచిత రేషన్ పంపిణీ.అన్న యోజన ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు 35 కేజీల బియ్యం పంపిణీ.పీఎం గ్రామసడక్ యోజన ద్వారా రహదారుల అభివృద్ధి.

అదే విధంగా, 14వ మరియు 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా పంచాయతీలకు వీధి విద్యుత్ లైట్లు, సోలార్ విద్యుత్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆరోగ్య రంగంలో:మిషన్ ఇంద్రధనస్సు ద్వారా గర్భిణీలకు, పిల్లలకు టీకాలు. పీఎం మాతృవందన యోజన ద్వారా డెలివరీ అయిన తల్లులకు రూ. 6,000 నగదు మరియు బేబీ మెడికల్ కిట్ పంపిణీ.ఇతర ప్రధాన పథకాలు:ఆధార్ సేవలు అందుబాటులోకి తెచ్చారు. పీఎం ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ సిలిండర్ సబ్సిడీ అందిస్తున్నారు.విద్యా రంగంలో ఏకలవ్య మోడల్ పాఠశాలలు ద్వారా గిరిజన విద్యార్థులకు సెంట్రల్ సిలబస్‌తో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన.రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధితో పాటు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సంవత్సరానికి రూ. 20,000 వరకూ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు.

ఈ అవగాహన సదస్సు ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, మరింత మెరుగైన జీవన ప్రమాణాల కోసం ఈ పథకాలు ఉపయోగపడుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్, వీఆర్వో, పేసా కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, ఆశ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్లపోదోర్ ఘాటిలో వ్యాను బోల్తా పడి ఇద్దరు మృతి







- ఐదుగురికి తీవ్ర గాయాలు - ఆసుపత్రికి తరలింపు.
- డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు సురక్షితం.
- విజయనగరం జిల్లా, సాలూరు వాసులుగా గుర్తింపు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 20.** వ్యాను బోల్తా పడి ఇద్దరు మరణించిన ఘటన ముంచంగిపుట్టు మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. వాటి వివరాలు.. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం పంచాయతీ, కర్లపోదోర్ గ్రామ సమీపాన గల ఘాటీలో ఐచర్ వ్యాను బోల్తా పడి ఇద్దరు ఘటన స్థలంలోనే మరణించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా, సాలూరుకు చెందిన కొంతమంది లక్ష్మీపురం బ్రిడ్జి నిర్మాణంలో ఉపయోగించిన సెంట్రింగ్ సామాగ్రిలు కొనుగోలు చేసి ఓ వ్యానులో లోడు చేసుకుని తరలిస్తుండగా కర్లపోదోర్ ఘాటి వద్దకు వచ్చేసరికి ఘాటి ఎక్కలేక వ్యాను వెనుకకు వచ్చి బోల్తా పడిందన్నారు. ఆ సమయంలో వాహనంలో పదిమంది ఉండేరని, సంఘటన స్థలంలోనే ఇద్దరు మరణించగా, ఐదుగురికి తీవ్ర గాయాలు అయిందన్నారు. క్షతగాత్రులకు పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ తక్షణమే ప్రైవేట్ వాహనము ఏర్పాటు చేసి ముంచంగిపుట్టు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించరన్నారు. ఈ ఘటనలో డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారని సర్పంచ్ త్రినాథ్ తెలిపారు. క్షతగాత్రులు విజయనగరం జిల్లా, సాలూరు వాసులుగా తెలిపారని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి ముంచంగిపుట్టు పోలీసువారికి సమాచారం అందించామని, క్షతగాత్రులు ద్వారానే వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు సర్పంచ్ త్రినాథ్ తెలిపారు. ఘటన స్థలంలో ముంచంగిపుట్టు ఎస్సై జే రామకృష్ణ చేరుకొని తెలిపిన వివరాల ప్రకారం.. ఐచర్ వ్యాన్ బోల్తా పడిన ఘటనలో మృతులు సింగరాపు రమణ, సింగారపు శివ సాలూరు టౌన్ కు చెందిన వారిగా తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స కోసం పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఘటన స్థలంలో చేరుకొని దర్యాప్తును చేపడుతున్నట్లు ఎస్సై వివరణ ఇచ్చారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 13 వ వార్డులో జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం కార్యక్రమం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 20:** విశాఖ తూర్పు నియోజకవర్గం 13వ వార్డులో వైయస్సార్సీపి వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి.విశాఖ జిల్లా అధ్యక్షులు కే కే రాజు మరియు విశాఖ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆదేశాల మేరకు శుక్రవారం 13 వ వార్డు ఏఎస్ఆర్ నగర్ లో జగన్ అంటే నమ్మకం – చంద్రబాబు అంటే మోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పరిసర ప్రాంతాలలో జగన్ నమ్మకం చంద్రబాబు మోసం అంటూ నినాదాలు ఇస్తూ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనము వరలక్ష్మి . సత్యాల సాగరిక.ప్రసంగి వాసు.కాకర గోవిందు.బేతా దుర్గరావు.సుబ్బారావు.బేగం, బంగారు రాజు.డాక్టర్ నాయుడు.ఇజ్రాసత్యనారాయణ.రాము,శ్రీనివాస్.పోలారావు.అప్పల నాయుడు.పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ కమిటీలు సక్రమంగా నిర్వహించాలి.

- తొలి తరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సలికే గోవిందరావు మాదిగ



**పాయకరావుపేట, పెన్ పవర్, జూన్ 21**: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ కమిటీలను రద్దుచేసి జిల్లా ఇన్చార్జిల ద్వారా నూతన కమిటీలను విద్యావంతులతో నిర్మించి ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయాలని ఇచ్చిన పిలుపును పక్కనపెట్టి జిల్లా ఇన్చార్జ్ వెంకట్రావు వ్యవహరిస్తున్నారని తొలితరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చలికే గోవిందరావు మాదిగ, గౌరవ అధ్యక్షులు తుమ్మలపల్లి లక్ష్మణరావు, యూత్ అధ్యక్షులు తుమ్మలపల్లి పండు, మాదిగ రక్షణ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తుమ్మలపల్లి కుమారులు పేర్కొన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ నియోజకవర్గ కమిటీ వేయకుండానే గ్రామాల్లో పర్యటిస్తున్న ఇన్చార్జి వ్యవహారం సరిగా లేదని అతను సరి చేసుకుని ఉద్యమానికి ఎవరైతే ఉపయోగపడతారో వారిని నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించి కో ఇన్చార్జీలు వేసి విద్యావంతులను ఎమ్మార్పీఎస్ లోకి తీసుకొని సీనియర్ నాయకులను ఎంఎస్పీకి అన్న కృష్ణ అన్న చెప్పినట్లుగా కమిటీలు వేయాలని తెలిపారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ఎవరు ఏ సంఘంలో ఉన్న, ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి పనిచేస్తానని ముందుకు వస్తే వారిని కమిటీ లోకి తీసుకొని జూలై 7వ తేదీన మాదిగ గ్రామాల్లో మాదిగవాడలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారపు దేవుళ్ళు, ఇందుకు పల్లి నాగరాజు, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర నిర్వహణలో తెర వెనుక యోధులు





### 12,13 వ వార్డు లలో నిరంతరాయ విద్యుత్,బస్ ఏర్పాట్లు ఆహారం పంపిణీ

### త్రాగునీరు,మరుగుదొడ్ల వాహనాలు ఏర్పాటులో శ్రమిస్తున్న అధికారులు నాయకులు.

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 20:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యాగాంధ్ర కార్యక్రమానికి గత కొద్ది రోజులుగా ప్రభుత్వ యంత్రాంగం రాజకీయ నాయకులు మంత్రులు. నగరానికి సంబంధించి కార్పొరేటర్లు, విద్యుత్ త్రాగునీరు వైద్య, రవాణా వివిధ రంగాల సమిష్టి కృషి చేస్తూ చేపట్టిన బృహత్తర కార్యక్రమానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వ్యవస్థ పక్కా ప్రణాళికలతో చేపడుతూ అహర్నిశలు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరూ యోగాంధ్రలో భాగస్తులే. యోగాంధ్ర లో పాల్గొనేది ఐదు లక్షల మంది ప్రజలు కానీ ఈ కార్యక్రమానికి తెర వెనుక నిరంతరం కష్టపడుతున్న అధికారులు అనధికారులు పోలీస్ వ్యవస్థ రాజకీయ నాయకులు. పారిశుద్ధ కార్మికులు ప్రవేట్, ప్రభుత్వ, రవాణా వ్యవస్థ పడుతున్న కష్టం వర్ణాతీతం.తూర్పు నియోజకవర్గం 9 10 11 12 13. వార్డుల లో యోగాంధ్ర కార్యక్రమానికి ప్రజలను తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు అధికారులు నాయకులు చేస్తున్నారు. దానిలో భాగంగా జీవీఎంసీ పోలీస్ యంత్రాంగం విద్యుత్ శాఖ.మరుగుదొడ్లు ఏర్పాటు త్రాగునీరు, వాహనాలు పార్కింగ్, సదుపాయాలను ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తూ వారికి భోజన సదుపాయాలు కల్పిస్తూ నిరంతరాయంగా విద్యుత్ సరఫరాలు చేస్తూ ఎటువంటి ఆటంకం కలుగాకుండా ఉండేందుకు జనరేటర్లను ఏర్పాటు చేశారు.స్థానికంగా భోజన ఏర్పాట్లను వార్డుల వారీగా నాయకులు ఏర్పాటు చేశారు.సచివాలయ సిబ్బంది. ఆర్పీలు మహిళా సంఘాలు ప్రజలను యోగాంధ్ర ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు.



## ఎదురు ఎదురుగా ద్విచక్రవాహనాలు.. డీ

ఇద్దరకు తీవ్ర గాయాలు





**చింతపల్లి పెన్ పవర్ జూన్ 20 :-** చింతపల్లిమండలం రౌరింతాడ గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు ద్విచక్ర వాహనాలు ఒకదానికొకటి ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు దంపతులు సహా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎర్రబొమ్మల గ్రామానికి చెందిన బేరా వెంకటరమణ (38), ఆయన సతీమణి బేరా హేమలత (35) దంపతులు చింతపల్లి సచివాలయంలో తల్లికి వందనం పథకానికి సంబంధించిన ఫిర్యాదు చేయడానికి వచ్చి, పనులు ముగించుకొని స్వగ్రామానికి తిరుగు ప్రమాదంలో ప్రమాదం జరిగింది. కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని కిన్నెర్ల గ్రామానికి చెందిన కొర్ర నీలకంఠం (21), కొర్ర వినోద్ కుమార్ ఇద్దరు యువకులు వేరొక ద్విచక్రవాహనంలో ప్రయాణిస్తూ ఎదురుగా వచ్చి బలంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో వెంకటరమణ కాలు, నుదుటిపై తీవ్రంగా గాయపడగా, హేమలతకు ముఖం మరియు వెనకాల వెన్నుముక్క, నుదుటిపై బలంగా గాయాలయ్యాయి. నీలకంఠం, వినోద్ కుమార్‌కు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. దారిన వెళ్తున్న ప్రయాణికులు వెంటనే 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. వెంటనే బాధితులను చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అక్కడ సూపరిండెంట్ ఇంద్ర ప్రియాంక, వైద్యాధికారిణి డా. లావణ్య ప్రాథమిక చికిత్స అందించారు. అయితే వెంకటరమణ, హేమలత దంపతుల పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని విశాఖపట్నంలోని కింగ్ జార్జి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసులు సైతం

**మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చిన ఎస్సై నాగరాజు.**

**శాంతి భద్రతల పరిరక్షణతో ప్రజల సమస్యల పరిష్కారం కూడా ఎంతో అవసరం.**






**కొమరోలు పెన్ పవర్ జూన్ 20**

శాంతి భద్రతల పరిరక్షణ కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా పోలీసులు తమ వంతుగా కృషి చేస్తారని నిరూపించారు కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు. సాధారణంగా పోలీస్ అధికారులు సిబ్బంది ప్రజా ప్రతినిధుల పర్యటనలు ,సమావేశాలు బహిరంగ సభల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంటుంది. బహిరంగ సభలు, సభలు, జరిగే సందర్భాలలో పోలీసు అధికారులు ,సిబ్బంది సభలు జరిగే ప్రదేశానికి కార్యాలయాలకు వెలుపల ఉండి విధులు నిర్వహిస్తూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ పర్యవేక్షిస్తూ ఉంటారు. అయితే అధికారులు ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొని ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహించే కార్యక్రమాలలో పోలీస్ అధికారులు పాల్గొనటం అరుదుగా జరుగుతూ ఉంటుంది .కాగా కొమరోలు ఎస్ఐ నాగరాజు కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధి వలె పాల్గొని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి తగు సూచనలు సలహాలు ఇచ్చిన అరుదైన, ఆసక్తికరమైన సంఘటన శుక్రవారం కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో చోటు చేసుకున్నది. కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశానికి పలు శాఖల అధికారులు ,సిబ్బంది, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. అయితే సమావేశం జరుగుతున్న హాలులోకి ఎస్సై నాగరాజు వచ్చారు. అప్పటికే కొన్ని శాఖల సమీక్ష ముగిసింది. ఎస్ఐ నాగరాజు రాకను గమనించిన మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు ఎస్ఐ నాగరాజును వేదికపైకి ఆహ్వానించారు. దీనితో ఆయన వారి ధన్యవాదాలు తెలుపుతూ వేదికపై కూర్చున్నారు .ఆ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖపై జరుగుతున్న సమీక్ష లో ఆయన పాల్గొంటూ ఆర్ అండ్ బి రోడ్ల మలుపులో చిల్ల చెట్లు అధికంగా పెరిగి ఉన్నాయని ,వాటిని జెసిబిల సహకారంతో తొలగించి రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్ అండ్ బి శాఖ అధికారికి సూచించారు, రోడ్లపై ఏర్పడిన గుంతలు గోతులను తక్షణమే పూడిపించాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అంతేకాక అనేక మంది ప్రాణాలు కూడా కాపాడవచ్చని ఆయన తెలిపారు, కొమరోలు పట్టణంలో ఆర్ అండ్ బి గ్రూప్ లోకి ఇరువైపులా మార్జిన్లు ఆక్రమణ గురి అయ్యాయని దీనితో రోడ్డు ఇరుకుగా మారి ప్రజలకు పాదాచార్యులకు వినియోగదారులకు ఇబ్బందికరంగా మారిందని అందువల్ల ఆక్రమణ లను తొలగించాలని ఎస్సై కోరారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖపై జరిగిన సమీక్షలో ఆయన పాల్గొంటూ, వీధుల్లో ఏర్పాటు చేసిన రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడడమే కాకుండా రోడ్లపై ప్రవహించే మురుగునీరు ఇరుగుపొరుగు వారు ఘర్షణలు పడేందుకు దారితీస్తున్నదని , ఇలాంటి కేసులు తమకు ఇటీవల ఎక్కువగా వస్తున్నాయని, అందువల్ల మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పంచాయతీరాజ్ ఏఈ ఈరయ్యతోపాటు పంచాయతీ గ్రామ సచివాలయాల కార్యదర్శులను కోరారు. పంచాయతీరాజ్ రోడ్ల ఇరువైపుల పెరిగిన చిల్లచట్లను జెసిబి ల సహాయంతో వెంటనే తొలగించాలని లేనియెడల తానే జెసిబిల సహాయంతో తొలగింప చేసి అందుకు అయినా ఖర్చుకు సంబంధించిన బిల్లును సంబంధిత అధికారులకు పంపిస్తానని ఎస్సై వివరించారు. ఆర్టీసీ శాఖపై జరిగిన సమీక్షలు ఆయన పాల్గొంటూ ఆర్టీసీ బస్సులను కొమరోలు లోని ఆంజనేయస్వామి ఆలయం వరకు నడిపి అక్కడ తిప్పుకొని వెళుతున్నారని ,ఇప్పటికే ఆంజనేయస్వామి ఆలయ కూడలి విద్యార్థులు ,ప్రజలతో రద్దీగా ఉంటున్నదని, దీనితో అక్కడ బస్సులు తిప్పుకోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని అందువల్ల బస్సులను మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు వరకు తరలించుకు వెళ్లి అక్కడ తిప్పుకొని వెళ్లాలని ఆయన సూచించారు. చాలామంది ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను రోడ్డుపై నిలబెట్టి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారని ,దీనితో వెనుక వచ్చే వాహనాలు అదుపుతప్పి బస్సులను ఢీ కొట్టి ప్రమాదాలు సృష్టించే అవకాశాలు ఉన్నాయని ,అందువల్ల బస్సులను రోడ్డు మార్జిన్లో నిలిపి ప్రయాణికులను ఎక్కించుకునే విధంగా డ్రైవర్లకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన ఆర్టీసీ అధికారిని కోరారు .అందుకు విరుద్ధంగా రోడ్డుపై బస్సులు నిలబెట్టి ప్రయాణికులు ఎక్కించుకోవడం, దింపటం లాంటి సంఘటనలకు జరిగితే తాము సదరు బస్సు డ్రైవర్ కు 10 ,000 రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. విద్యుత్ శాఖ పై జరిగిన సమీక్షలో ఎస్ఐ నాగరాజు పాల్గొంటూ తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి ఎత్తైన స్తంభాలు ఏర్పాటు చేయాలని, తక్కువ ఎత్తులో తీగలు వేలాడుతున్న ప్రాంతాలను గుర్తించి వాటిని సవరించాలని, ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులకు సలహా సూచనలు ఇచ్చారు. అదేవిధంగా పలు శాఖలకు సంబంధించిన సమీక్షలో ఎస్సై నాగరాజు ప్రజా ప్రతినిధి వలె పాల్గొంటూ సంబంధిత అధికారులకు సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చి పలువురిని ఆశ్చర్యానికి గురి చేశారు. అనంతరం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ప్రయాణించాలని, తద్వారా రోడ్డు ప్రమాదాల జరిగిన సందర్భాలలో ప్రాణాలనుకాపాడుకోవచ్చని చెబుతూ హెల్మెట్లు ధరించకుండా ప్రయాణించే వారికి వేయి రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

# వివాహానికి రండి

**వధూవరులను ఆశీర్వదించండి**



**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూన్ 20**

పట్టణంలోని (సూర్య)కళ్యాణమండపంలో శనివారం ఉదయం 11 గంటలకు జరిగే చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ మరియు న్యాయవాది డి.సుధీర్ బాబు వెడ్స్ అనిత ల వివాహ మహోత్సవములో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొంటారని, అదే క్రమంలో బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అభిమానులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించాలని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ అడ్వైజర్ డిపి యేసయ్య ఆహ్వానం పలికారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**ప్రమాదాల నుంచి ప్రాణాలతో బయటపడి ఎందుకు హెల్మెట్ ఎంతగానో ఉపయోగపడుతుంది.**

**కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో**

**కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎస్సై జక్కుల నాగరాజు.**



**కొమరోలు పెన్ పవర్ జూన్ 20**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు కోరారు. కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఆ సందర్భంగా ఎస్ఐ నాగరాజు సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు, పలు శాఖల సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ , ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రమాదాలు ముందస్తు చెప్పి రావని, అందువల్ల అనుకోకుండా ప్రమాదం జరిగితే ద్విచక్ర వాహనదారులు ప్రాణాలను రక్షించుకునేందుకు హెల్మెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. స్త్రీ పురుష భేదం లేకుండా ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అనుకోని విధంగా ప్రమాదం జరిగినప్పటికీ హెల్మెట్ ధరించి ఉండటం వల్ల గాయాలతో బయటపడి ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని ఆయన సూచించారు. హెల్మెట్ దరించకుండా ప్రయాణిస్తూ పట్టుబడితే 1000 రూపాయలు జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు. అంతేకాక మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ఫోన్లో మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, సీటు బెల్టు ధరించకుండా వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమని ఆయన చెప్పారు . ఇన్నోవా కారు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఇటీవల కాలంలో తాటిచెర్ల మోటు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగిందని ఆ ప్రమాదంలో 6 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారని, అదేవిధంగా బ్రాహ్మణపల్లి కాలనీ సమీపంలో ద్విచక్ర వాహనదారున్ని లారీ ఢీకొన్న ప్రమాదంలో మదవపల్లి గ్రామానికి చెందిన యువకుడు దుర్మరణం పాలయ్యాడని తెలిపారు. కావున ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ కొనుగోలు చేసి ప్రయాణంలో హెల్మెట్ ధరించాలని ఆయన కోరారు. పోలీసులు విధిస్తున్న జరిమానాలను చూసి బాధపడే కంటే హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయడం ఎంతో శ్రేయస్కరమని ఆయన తెలిపారు. ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే అతని కుటుంబం ఎన్నో కష్టనష్టాలకు, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నదనే విషయాలను ప్రతి ఒక్కరు అవగాహన చేసుకుని సురక్షిత ప్రయాణాలు చేయాలని ఆయన ఎస్సై నాగరాజు హితవు పలికారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇరువురికి జైలు శిక్ష జరిమానా విధింపు

**ఒక్కొక్కరికి 10వేల రూపాయల జరిమానాలతో పాటు ఐదు రోజులు జైలు శిక్ష.**

**జరిమానా చెల్లించని ఎడల మరో 15 రోజుల పాటు జైలు శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పిన గిద్దలూరు న్యాయమూర్తి కే భరత్ చంద్ర.**

**వివరాలు వెల్లడించిన కొమరోలు ఎస్సై నాగరాజు.**

**కొమరోలు పెన్ పవర్ జూన్ 20**

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల లోని ఇరువురు వ్యక్తులకు గిద్దలూరు న్యాయమూర్తి కే భరత్ చంద్ర ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానాలతో పాటు ఐదు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారని కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు .కొమరోలు మండలానికి చెందిన ఇరువురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ తమ తనిఖీల్లో పట్టుబడ్డారని ఆయన తెలిపారు. ఆ మేరకు ఇరువురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. సదరు ఇద్దరు వ్యక్తులను శుక్రవారం గిద్దలూరు కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి ఒక్కొక్కరికి ఐదు రోజులు జైలు శిక్ష, 10వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఆయన తెలిపారు. పదివేల రూపాయలు జరిమాన చెల్లించని యెడల, మరో 15 రోజులపాటు జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి భరత్ చంద్ర సంచలన తీర్పు ఇచ్చారని ఎస్ఐ తెలిపారు. కావున ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడుపుతూ పట్టుబడితే, జైలు శిక్ష ,జరిమానా తప్పదని ఎస్సై నాగరాజు హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో గత వారంలో గిద్దలూరు న్యాయమూర్తి ముగ్గురికి జైలు, శిక్ష జరిమానా విధించారని ఆయన గుర్తు చేశారు.



# రామయ్య పార్థివదేహానికి ఎమ్మెల్యే దామచర్ల నివాళులు




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 20**

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి రామయ్య పార్థివ దేహానికి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు నివాళులర్పించారు. కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఆయన పార్థివ దేహానికి పూలమాల వేశారు. రామయ్య మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. రామయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. రామయ్య కుమారుడు ఎమ్మెల్సీ శ్రీకాంత్ ను పరామర్శించారు.

# మద్యం తాగి వాహనం నడిపిన వాహనదారులకు జరిమానా జైలు శిక్ష




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 20**

బేస్తవారిపేట మండలంలో మద్యం తాగి వాహనాలు నడిపిన 5 మందికి గిద్దలూరు కోర్టు జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించింది . మద్యం తాగి వాహనం నడిపిన 5 మందిని డ్రంకన్ డ్రైవ్ లో పరీక్షించిన బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి గిద్దలూరు కోర్టులో నిందితులను ప్రవేశపెట్టారు. కోర్టులో న్యాయమూర్తి కె. భరత్ చంద్ర ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించడంతో పాటు ఒకరికి 5 రోజులు ఇద్దరికీ 3 రోజులు మరో ఇద్దరికి 2 రోజులు శిక్ష విధించారు. ముద్దాయిలు 10వేలు జరిమానా కట్టని యెడల మరో 15 రోజులు పాటు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు .

# వైసీపీ కార్యకర్తలను పరామర్శించిన ఉడుముల, అన్నా




**పొదిలి, పెన్‌పవర్, జూన్ 20**

ఒంగోలు సబ్ జైల్లో ఉన్న వైసీపీ కార్యకర్తలను శుక్రవారం నాడు మాజీ ఎమ్మెల్యేలు ఉడుముల శ్రీనివాసులు రెడ్డి, అన్నా రాంబాబు లు పరామర్శించారు ఇటీవల పొదిలి లోని పొగాకు బోర్డును సందర్శిం చి, పొగాకు రైతుల కష్టనష్టాలను తెలుసుకునేందుకు విచ్చేసిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా జరిగిన ఘర్షణ కేసుకు సంబంధించి అరెస్టయి ఒంగోలు లోని కారాగారంలో కొందరు వైసీపీ కార్యకర్తలు రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు కాగా మాజీ ఎమ్మెల్యేలు ఉడుముల శ్రీనివాసులు రెడ్డి, అన్న రాంబాబులు వారిని పరామర్శిం చి, ధైర్యం చెప్పారు వారి వెంట హెచ్ ఎం పాడు ఎంపీపీ గాయం సావిత్రి, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి కె.వి.రమణారెడ్డి, వైసిపి లీగల్ టీం నగరికంటి శ్రీనివాసరావు, ధర్నాసి హరిబాబు తదితరులు ఉన్నారు.

# మార్కాపురం ఉపవిద్యాశాఖాధికారిగా మామిళ్ళపల్లి శ్రీనివాసులు

**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూన్ 20**



పొదిలి మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తూ పూర్తి అదనపు భాధ్యతలతో మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా మామిళ్ళపల్లి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మార్కాపురం డివిజన్ విద్యాశాఖ బలోపేతానికి, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ స్థాయిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆయనకి శుభాకాంక్షలు తెలిపార. మార్కాపురం మండల విద్యాశాఖాధికారి రాందాస్ నాయక్,రామాంజనేయరెడ్డి, మునగాల చంద్రశేఖర్ రెడ్డి, వి.శ్రీదేవి,వై.వి సుబ్బారెడ్డి, యం.సుధాకర్ ,కె.శర్వాణి, బాలుర ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు ఓ.వి.వీరారెడ్డి, సైమన్,రవిశేఖర్,రమేష్ రెడ్డి పండిత పరిషత్ రాష్ట్ర భాధ్యులు రవిచంద్ర తదితరులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జె వి వి జిల్లా మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



**పామూరు, పెన్ పవర్, జూన్20**

ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభల గోడ పత్రిక ను పామూరు మండల యం.పి.డి.ఓ ఎల్ బ్రహ్మయ్య ఆవిష్కరించారు. ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలు పట్టణంలో మయూరి ఫంక్షన్ హాల్లో జూన్ 22వ తేదీ ఆదివారం ఉదయం పదిగంటలకు జరగనున్నట్లు జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు షేక్ గయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా, ఆరోగ్యం, పర్యావరణం , సైన్స్ అనే అంశాల మీద చర్చ జరుగుతుందని ప్రధాన వక్తగా జె వి వి జాతీయ గౌరవాధ్యక్షులు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు జీవన శైలి అనే అంశం మీద ప్రధాన ఉపన్యాసం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా నూతన కమిటీని కూడా అదే రోజు ఎన్నుకుంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జె వి వి నాయకులు డా. కె టి సి పాపారాయుడు, పామూరు మండల అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, స్వయం కృషి సేవ సంస్థ అధ్యక్షులు నాయబ్ రసూల్,మానవతా సేవా సంస్థ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి ఇంకా పామూరు పట్టణంలోని జనవిజ్ఞాన వేదిక నాయకులు పాల్గొనీ ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని జిల్లా జన విజ్ఞాన వేదిక నాయకులు పిలుపునిచ్చారు.

## 22న సెకండరీ గ్రేడ్ టీచర్.. ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 20**

డిఎస్సీ 1998, డిఎస్సీ -2008 కు చెందిన సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎంటీఎస్) ఉపాధ్యాయులకు ఈనెల 22వ తేదీ మద్యాహ్నం 3.00 గంటలకు ఒంగోలు డిఆర్ఆర్ఎం మునిసిపల్ హైస్కూల్ సంతపేట నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎ. కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉపాధ్యాయులు కౌన్సిలింగ్ కు తప్పకుండ హాజరు కావాలని ఆయన తెలియజేశారు.

## 21న అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాల నిర్వహించి జయప్రదం చేయాలి

**అన్ని విద్యాసంస్థలు, కార్యాలయాల్లో తప్పనిసరిగా అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నిర్వహించాలి. ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలి. కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు.**



**కొమరోలు పెన్ పవర్ జూన్ 20**

జూన్ 21వ తేదీ జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని విద్యాసంస్థలు, కార్యాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించి జయప్రదం చేయాలని కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో జే సి హెచ్ చెన్నారావు కోరారు. ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం మన రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నదని ఆయన తెలిపారు .అందులో భాగంగా యోగాంధ్ర అనే కార్యక్రమాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి గత నెల రోజులుగా విద్యాసంస్థలు, కార్యాలయాలు బహిరంగ ప్రదేశాలలో కూడా యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. సాధారణ ప్రజలతో పాటు అధికారులు, సిబ్బంది ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు నిత్యం యోగాసనాలు వేస్తూ వారి శారీరక మానసిక ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు .అందువల్ల ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కొమరోలు మండలంలోని అన్ని విద్యాసంస్థలలో ,ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, తదితరు అన్ని ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఆశయాన్ని నెరవేర్చాలని డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు కోరారు . మండలంలోని 13 గ్రామ సచివాలయాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించామని వారి పర్యవేక్షణలో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలని, ఆ కార్యక్రమాలకు ఆయా గ్రామాలలోని ప్రజా ప్రతినిధులను అధికారులు విద్యార్థులను ఉపాధ్యాయులను ఆహ్వానించాలని ఆయన కోరారు. ఇప్పటికే శిక్షణ పొందిన యోగా మాస్టర్లు యోగా కార్యక్రమాల్లో పాల్గొనే ప్రజలకు అధికారులకు సిబ్బందికి విద్యార్థులకు యోగాపై అవగాహన పెంచి వారితో యోగాసనాలు వేయించి అంతర్జాతీయ యోగా దినోత్సవం జయప్రదం చేయాలని ఆయన కోరారు. శనివారం ఉదయం 6:30 నుంచి 7:30 వరకు తప్పనిసరిగా యోగా కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# ప్రకాశం రామయ్యకు నివాళులర్పించిన ప్రముఖులు










**కందుకూరు పెన్ పవర్,జూన్ 20**

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత, అందరివాడు, ఎంతోమంది పేద విద్యార్థులకు తమ కళాశాల ద్వారా విద్యను అందించిన విద్యాదాత డాక్టర్ కంచర్ల రామయ్య పార్థివదేహానికి ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు దంపతులు, పరుచూరి శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దర్శి టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ దంపతులు, ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, 20 సంవత్సరాల కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, మాజీ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రమణ్యం, ఆర్టీసీ జోనల్ చైర్మన్ మునిరత్నం, దామచర్ల పూర్ణచంద్రావు, మాజీ జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు, ఈదర మోహన్, టిడిపి నాయకులు చదలవాడ చంద్రశేఖర్, బెల్లం జయంత్ బాబు, పోటు పెదబాబు దంపతులు తెలుగుదేశం పార్టీ నాయకులు దామల్లేశ్వరరావు, చిడిపోతు వెంకట సురేష్ బాబు, వడ్లమూడి సురేష్, బెజవాడ ప్రసాద్, చిలకపాటి మధుబాబు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా శివరాం జన్మదిన వేడుకలు




**కందుకూరు పెన్ పవర్, జూన్ 20**

కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శివరాం అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కందుకూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ నందు 500 మందికి ఉచితంగా స్వీట్లు , భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , ప్రముఖ కాంట్రాక్టర్ రావూరి రామకోటయ్య , బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు , తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ , నెల్లూరు జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు చుండూరి శ్రీనివాసులు , కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శులు దువ్వూరి రమేష్ చంద్ర , కందుకూరు పట్టణ బిసి సెల్ అధ్యక్షులు ముచ్చు వేణు , బెల్లం రామ్ లాల్, మధిర మధు, వేముల ప్రసాద్, ఉన్నం వీరస్వామి, మేడా మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ పి నెంబర్ ఆధారంగా భూమి నమోదు

**- లబ్ధి చేకూరని తల్లికి వందనం పథకం**

**సమస్య పరిష్కారం కొరకు సచివాలయం చుట్టూ విద్యార్థుల తల్లిదండ్రులు**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 20**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో ఒకటైన తల్లికి వందనం పథకం లబ్ధిదారుల జాబితా మరియు లబ్ధి చేకూరని జాబితాను మండల పరిధిలోని సచివాలయాల్లో ప్రదర్శించారు తల్లికి వందనం పథకం కింద లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేశారు అనరత జాబితాలో పేర్లు నమోదు కావడంతో తల్లికి వందనం పథకం కింద లబ్ధి అందకపోవడంవల్ల పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అర్హత ఉన్నప్పటికీ ఎల్ పి నెంబర్ ఆధారంగా భూమి ఎక్కువగా ఉన్నట్లు ఆన్లైన్లో నమోదు కావడంతో అనరత జాబితాలో పేర్లు నమోదు కావడంతో సచివాలయాల చుట్టూ సమస్య పరిష్కారం కొరకు అర్జీలు అందజేశారు ఈ సందర్భంగా కోవిలంపాడు గ్రామమునకు చెందిన అంగిరేకుల తిరుపతయ్య పట్టాదారు పాసుపుస్తకాలను పరిశీలించగా ఎ"1.17 సెంట్లు మాత్రమే భూమి ఉన్నది కానీ ఎల్ పి నెంబర్ ఆధారంగా ఆన్లైన్లో భూమిని పరిశీలించగా ఎ"6.44 సెంట్లు భూమి ఉన్నట్లు ఆన్లైన్లో నమోదు కావడంతో అనరత జాబితాలో నమోదు కావడంతో లబ్ధి పొందేందుకు సచివాలయ కార్యాలయ సిబ్బందికి తమ కుటుంబానికి సంబంధించిన పట్టాదార్ పాసుబుక్ నకలు అందజేశారు తమ సమస్యను పరిష్కారం చేసి అరులుగా గుర్తించి తల్లికి వందనం పథకం కింద లబ్ధి అందేటట్లు చేయాలని కోరారు ఎల్పీ నెంబర్ తేడా వల్ల ఇలాగే చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులకు తల్లికి వందనం పథకం కింద లబ్ధి కోసం సచివాలయాల కార్యాలయాల్లో అర్జీలను అందజేసారు.

## ఎంవిఐగా అనిల్ కుమార్

**కందుకూరు పెన్ పవర్,జూన్ 20**



కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖాధికారి కార్యాలయము లో మోటారు వాహనముల తనిఖీ అధికారిగా జంగాల అనిల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మధ్య కాలంలో జరిగిన సాధారణ బదిలీల లో భాగంగా గుంటూరు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ మోటారు వాహనముల తనిఖీ అధికారి గా పనిచేయుచున్న జంగాల అనిల్ కుమార్ ని కందుకూరు ఎం వి ఐ గా నియమితులయ్యారు. కందుకూరు నందు ఎం వి ఐగా పనిచేస్తున్న చెన్నూరి రాంబాబు ని ఇంతకముందు పనిచేస్తున్న నెల్లూరు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ ఎం వి ఐ గా వెళ్ళటం జరిగినదని, కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖాధికారి టి.వి. నాగ లక్ష్మీ తెలియచేశారు.

## రామయ్య ఆకస్మిక మరణం విచారకరం

**మండల టిడిపి అధ్యక్షులు నార్నె రోశయ్య**

**కందుకూరు పెన్ పవర్, జూన్ 20**



ప్రకాశం విద్యాసంస్థల అధినేత, విద్యాదాత కంచర్ల రామయ్య ఆకస్మిక మరణం అత్యంత విచారకరం అని కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు నార్నె రోశయ్య అన్నారు. అక్షరాల వెలుగులు పంచడమే తన జీవిత లక్ష్యంగా జీవించిన ఆ మహనీయుడు, ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు. ఆయన కేవలం ఒక విద్యాసంస్థల అధినేత కాదు, వేలాది మందికి స్ఫూర్తినిచ్చిన గురువు, ఆదర్శప్రాయుడు అని అన్నారు. కంచర్ల రామయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్థాపించిన విద్యాసంస్థలు, ఆయన నాటిన విద్యా బీజాలు నిరంతరం జ్ఞానాన్ని పంచుతూనే ఉంటాయి అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, ప్రకాశం విద్యాసంస్థల కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని రోశయ్య తెలియజేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం - ఎమ్మెల్యే ఏలూరి

**-మార్టూరులో పొగాకు నిల్వ గోడౌన్ల సందర్శన**
**-గ్రామాల్లో పొగాకు మండెలను పరిశీలన**
**-పూర్తిస్థాయిలో అందుబాటులోకి కొనుగోలు కేంద్రాలు**
**-బర్లీ పొగాకు రైతులతో ముచ్చటించిన ఎమ్మెల్యే ఏలూరి**
**-పర్చూరులో మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సాంబన్న**
**-బర్లీ కొనుగోలు పై మార్క్ఫెడ్ డి ఎం తో సమీక్ష**







**రిపోర్టర్ మార్టూరు, పెన్ పవర్ జూన్ 20**

అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులెవ్వరు అధైర్య పడొద్దని, ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి నియోజకవర్గంలోని మార్టూరు, పర్చూరు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో పొగాకు మండ్యాలను పరిశీలించారు. ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన నల్లబర్లీ పొగాకును నిల్వ చేసేందుకు గోడౌన్ సౌకర్యం, సామర్థ్యాన్ని పరిశీలించారు. మార్టూరులో వ్యవసాయ మార్కెట్ గోడౌన్ సందర్శించారు. పొగాకు నిల్వ సామర్థ్యం,సౌకర్యాలను,భద్రతా చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులెవ్వరు అధైర్య పడవద్దని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రతి రైతు చివరి ఆకు వరకు మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి తీరుతుందన్నారు. రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని కొంత సమయమనం పాటించాలన్నారు. ప్రతి రైతు పంట కొనుగోలు చేయడమే తమ ప్రభుత్వ కర్తవ్యం అన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ... అధికారుల ఆదేశాల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు. పూర్తిస్థాయిలో అన్నిచోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు విస్తృత చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

**కొనుగోలు కేంద్రం పరిశీలన, సమీక్ష...**

పర్చూర్ మార్కెట్ యార్డులో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సందర్శించారు. కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అధికారులను రైతులను అడిగి తెలుసుకున్నారు. తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం రెండో రోజు కొనుగోలు ప్రక్రియ, పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గోడౌన్ సౌకర్యం సామర్థ్యాన్ని తదితర అంశాలపై మార్క్ఫెడ్ డియం కరుణశ్రీ, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## రామయ్య కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్ - జూన్ 20**

కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీకాంత్ ను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్, దావులూరి దేవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిల రెడ్డి సభను జయప్రదం చేయండి

**-డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు**



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూన్ 20**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి గారు జిల్లాల పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గానికి జూన్ 23వ తారీకు సోమవారం నాడు మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక ఫంక్షన్ హాల్ నందు జరుగు జిల్లా సమీక్ష సమావేశమునకు హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, ఉపాధ్యక్షులు శబరి రాజన్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, కోశాధికారి వేలు, , శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్, ఆంటోనీ,శ్రీకాళహస్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్, ఆసిఫ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులా..కట్టు బానిసలా బాబూ తీరు మార్చుకో

**కార్మిక సంఘాల హెచ్చరిక**




**శ్రీకాళహస్తి పెన్ పవర్ ప్రతినిధి - జూన్ 20**

నాలుగు లేబర్ కోడ్లు..పది గంటల పని విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం విరమించుకోవాలంటూ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్మికులను కట్టు బానిసలుగా చూస్తున్న సీఎం చంద్రబాబు తీరు మారకుంటే తగిన పర్యావసనాలు తప్పవని హెచ్చరించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద సిఐటియు, ఎఐటియూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పది గంటల పని విధానం, నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలని నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కత్తి రవి సంయుక్తంగా మాట్లాడుతూ కార్మికులు రక్తం చింధించి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని మండిపడ్డారు. కార్మిక హక్కులను కాలరాసేలా, కార్పొరేట్లకు ఎర్ర తివాచీ పరిచేలా నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల అణచివేత కారణంగానే గత జగన్ ప్రభుత్వం కుప్ప కూలిందనీ, ఆ తరహా విధానాలను అమలు చేస్తే కూటమి ప్రభుత్వానికి కార్మికులు ఘోరీ కడతారని హెచ్చరించారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెరగాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు నిద్ర మేల్కొని పది గంటల పని విధానంపై పునరాలోచించాలని కోరారు. లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జూలై 9న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు గంధం మణి,వెంకటేష్,గురునాధం,ఏఐటీయుసి నాయకులు గోపి,మురళి, అయ్యప్ప, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని 6475 ప్రదేశాలలో యోగా దినోత్సవం - జిల్లా కలెక్టర్ వెల్లడి

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 20**

జిల్లాలోని 6475 ప్రదేశాలలో ఈనెల 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవ ముందస్తు ఏర్పాట్లపై జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాల ముందస్తు ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు చేసుకునే విధంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లందరికీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారన్నారు. ఆ ప్రకారం జిల్లాలోని 6475 ప్రదేశాలలో ఈనెల 21వ తేదీన ప్రభుత్వం నిర్దేశించిన యోగా ప్రోటోకాల్ ను నిర్వహించాలన్నారు. 6475 ప్రదేశాల్లో సామర్థ్యానికి తగ్గ విధంగా మొబిలైజేషన్ చేసుకునేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో నిర్దేశించిన ప్రదేశంలో యోగా కార్యక్రమం తప్పనిసరిగా జరగాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న పౌరులందరూ పాల్గొనేలా చొరవ చూపాలన్నారు. గుర్తించిన యోగ నిర్వహణ ప్రదేశాల వద్ద ఏర్పాట్లన్నీ పటిష్టంగా చేపట్టాలన్నారు. యోగా కార్యక్రమం నిర్వహించిన తర్వాత అందుకు సంబంధించిన ఫోటోలను కచితంగా అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో కంట్రోలు రూమ్ లను ఏర్పాటుచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో యోగ కార్యక్రమం ఒంగోలు మినీ స్టేడియంలో ఉదయం 7గంటల నుండి 8 గంటల వరకు



కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ఎన్జీవో సంస్థ ప్రతినిధులు, సీనియర్ సిటిజెన్లు, విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు పాల్గొన విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాల జారీ చేశారు. అన్ని ప్రదేశాల్లో నిర్దేశించిన సమయంలో యోగ కార్యక్రమం ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మండల అధికారులు వారి వారి మండల పరిధిలో యోగ కార్యక్రమాలను పర్యవేక్షణ నిర్వహించి కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు.

## ముక్కంటి సేవలో ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. దారు నాయక్.



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూన్ 20**

శ్రీకాళహస్తీశ్వర జ్ఞాన ప్రసూనాంబిక దేవస్థానమునకు దర్శనానికి విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు మరియు రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి ఎం దారు నాయక్ కి ఘన స్వాగతం పలికిన శ్రీకాళహస్తి దేవస్థానం ఏఈఓ మోహన్ మరియు శ్రీకాళహస్తి దేవస్థానం పిఆర్ఓ రవి మరియు తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ ఎం సుబ్బయ్య మరియు శ్రీకాళహస్తిని ఎస్టీ సెల్ అధ్యక్షుడు వెర్రి. రమేష్ మరియు శ్రీకాళహస్తి పట్టణ ఎస్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి రామయ్య ఎస్టి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగినది.

## రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా రెవెన్యూ డే

**కేక్ కట్ చేసిన తహశీల్దారు పి.శ్రావణ్ కుమార్.**
**ఉత్తమ పనితీరు కనబరిచిన రెవెన్యూ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత.**

**కావలి రూరల్ - పెన్ పవర్ జూన్ 20**

మనిషి జీవితంలో రెవెన్యూ శాఖదే ఘననీయమైన పాత్ర అని కావలి తహశీల్దారు పి శ్రావణ్ కుమార్ తెలిపారు. కావలి మండల రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యాలయ ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో తహశీల్దారు శ్రావణ్ కుమార్ కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో ఉత్తమ పనితీరు కనబరిచిన రెవెన్యూ ఉద్యోగులకు తహశీల్దారు చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ మొదట శిస్తు వసూలుతో ప్రారంభమైన రెవెన్యూ వ్యవస్థ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మనిషి దయనందిత జీవితంలో ప్రతి అంశంలోనూ రెవెన్యూ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, మండల సర్వేయర్, ఆర్ ఐ, మరియు వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రెవెన్యూ దినోత్సవం











**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూన్ 20**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెవెన్యూ దినోత్సవాన్ని మార్కాపురం రెవెన్యూ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ బి. సహోదిత్ వెంకట త్రివినాగ్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ గడియార స్థంభం వరకు కొనసాగింది.అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సేవ అంటే రైతులకు సేవ అనే నినాదంతో, శ్లోకాలతో కూడిన ప్లకార్డులు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఉద్యోగుల సన్మానం, పుస్తక ప్రదర్శనలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ప్రజల్లో రెవెన్యూ వ్యవస్థపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

## యోగాంధ్ర నిర్వహణకు సర్వం సిద్ధం.


**కావలి మండలంలో 144 ప్రాంతాల్లో యోగాంధ్ర నిర్వహణ**
**-ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి**

**కావలి పెన్ పవర్ - జూన్ 20**

ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు, జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాలతో శనివారం కావలి మండలంలో నిర్వహించే యోగేంద్ర కార్యక్రమానికి సర్వం సిద్ధం చేసినట్లు కావలి ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ కావలి మండలంలో 144 ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతంలో శిక్షకులు యోగ పై అవగాహన కల్పిస్తారన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో యోగేంద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు



# టికెట్ లేకున్నా అంతరాలయం దర్శనం..!



**శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారీల దందా..!**
**ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బందితో కుమ్మకు.!**
**ప్రోటోకాల్ పేరుతో తమ వారికి పిఆర్వో కార్యాలయ సిబ్బంది దర్శన ఏర్పాట్లు.!**

**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, జూన్ 20.**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల దందాను అరికట్టడానికి కూటమి ప్రభుత్వం రూ 500 టికెట్ పేరుతో అంతరాలయ దర్శన టిక్కెట్టును ప్రవేశపెట్టింది.. ఈ టికెట్ కొనుగోలు చేసిన వారిని మాత్రమే స్వామి అమ్మ వార్ల ఆలయంలో అంతరాలయ దర్శనానికి అనుమతించాల్సి ఉంటుంది. కానీ ఆలయంలో అందుకు విరుద్ధంగా జరుగుతోంది. కొందరు సిబ్బందితో కుమ్మకైన దళారులు టికెట్ లేకపోయినా దర్జాగా అంతరాలయ దర్శనాలు చేయిస్తూ తమ పబ్బం గడుపుతున్నారు. దక్షిణ కైలాసంగా, రాహు కేతువుల నిలయంగా విరాజిల్లుతున్న శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లని దర్శించుకొనేందుకు రాష్టం నుంచే కాకా దేశ విదేశాల నుంచి వేలమంది భక్తులు వస్తుంటారు.. వీరిలో ఎక్కువ మంది తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ నుంచి వస్తున్నారు.. వచ్చే వారిలో చాలామంది దాదాపు రాహుకేతు పూజలు చేసుకొంటుంటారు.. వారాంతం, సెలవు రోజులలో యాభై వేల మంది వరకు భక్తులు స్వామి వారి దర్శనార్థం విచ్చేస్తారు. సామాన్య భక్తుల కోసం ఆలయంలో ఉచిత దర్శనం క్యూలైన్లు ఉన్నాయి. అలాగే రూ.. 50, రూ. 200 రూపాయల టిక్కెట్ల క్యూ లైన్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఉచిత మరియు 50 రూపాయల దర్శనం క్యూ లైన్లు ఆలయంలోని రంగుల గోపురం వద్ద నుంచి మొదలవుతాయి. అలాగే 200 టికెట్ క్యూ లైన్ పదహారు కాళ్ల మండపం నుంచి దర్శనం కల్పిస్తున్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల్లో భాగంగా ఈవో టి. బాపిరెడ్డి బాధ్యతలు తీసుకొన్న వెంటనే రూ.500 500 టికెట్ తో ఒక్కరికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం అవకాశం కల్పించారు.. టికెట్ ఏర్పాటు చేసిన అనతి కాలంలోనే వందలాది మంది ఈ టికెట్ కొనుగోలు చేసి స్వామి అమ్మవార్లని తనివితీరా దర్శించుకొంటున్నారు. అంతేకాకుండా ఆలయానికి కూడా ఆదాయం గణనీయంగా పెరిగింది. రద్దీ రోజుల్లో ఎక్కువ మంది భక్తులు ఈ టికెట్ కొనుగోలు చేస్తున్నారు.

**ఆగని దందా...**

కొంతమంది దేవస్థానం ఉద్యోగులు, భద్రతా, పిఆర్వో కార్యాలయ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందితో కుమ్మకైనా దళారీలు భక్తులను అంతరాలయం పేరుతో రెండు వందల రుపాయల టిక్కెట్లను కొనుగోలు చేసి రూ 500 వందల టికెట్ పేరుతో బురిడి కొట్టిస్తున్నారు..ముందుగా అనుకొన్న ప్రకారం రూ 200 టికెట్ తోనే దర్జాగా అంతరాలయ దర్శనం కూడా చేసుకొంటున్నారు. భక్తుల నుంచి భారీగా వసూలు చేసుకొని అందరూ దర్జాగా పంచుకొంటున్నారు.. ఫలితంగా ఆలయానికి రావాల్సిన ఆదాయం తగ్గిపోతోంది. అంతేకాకుండా రూ 500 టికెట్ కొనుగోలు చేయకపోయినా దర్జాగా అంతరాలయ దర్శనాలు జరిగిపోతున్నాయి. నిజంగా టికెట్ కొనుగోలు చేసిన భక్తులు ఇదేమి చోద్యం అని ఆవేదన చెందుతున్నారు. ఇక పిఆర్వో కార్యాలయ సిబ్బంది గురించి ఎంత చెప్పిన తక్కువే ప్రోటోకాల్ పేరుతో వారికి కావాల్సిన వారికి ప్రోటోకాల్ దర్శనాలు చేయించుకొంటూ తమ జేబులు నింపుకొంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా ఆలయ ఈవో, ఉన్నతాధికారులు రూ 500 టికెట్ కొనుగోలు చేసిన వారిని మాత్రమే ఆలయంలో అంతరాలయ దర్శనానికి అనుమతించాల్సిందిగా భక్తులు కోరుతున్నారు.. అలాగే అక్రమాలకు పాల్పడే వారిపైన కెమెరాల ద్వారా పరిశీలన చేసిన కఠిన చర్యలు తీసుకొంటే తప్పులు పునరావృతం అయ్యే పరిస్థితి ఉండదు.

# తలసేమియా బాధిత చిన్నారులకు రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు భేష్

### తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు





**కావలి పెన్ పవర్ – జూన్ 20**

తలసేమియా బాధిత చిన్నారులకు రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు అపూర్వమని కావలి పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రశంచించారు. శుక్రవారం ఆయన కావలి రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ రక్తం ఎక్కించుకుంటున్న తలసేమియా బాధిత చిన్నారులను, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన తలసేమియా కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ టి రమ్యలతో సమావేశమయ్యి, కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తలసేమియా, సికిల్ సెల్, హేమోఫిలియా బాధితులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, రక్తమార్పిడి, మందులు, పౌష్టిక ఆహారం దాతల సహకారంతో ఉచితంగా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ మహోన్నత సేవకార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గౌరవ శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన ఈ కేంద్రం సేవలు విస్తృతమౌతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రక్తమార్పిడి చేయించుకున్న చిన్నారులకు మందులు, పౌష్టిక ఆహారం అందించారు.

**తలసేమియా ఆసుపత్రి నిర్వహణకు విరాళం అందించిన విశ్రాంత విద్యుత్ శాఖ ఏడిఇ**

విశ్రాంత విద్యుత్ శాఖ ఏడిఇ యం మధుసూదనరావు తలసేమియా డే కేర్ సెంటర్ లో చికిత్స పొందుతున్న చిన్నారుల మందులు, పౌష్టిక ఆహారవితరణకు 10 వేల రూపాయల విరాళం వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీధర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, కార్యదర్శి బి యస్ ప్రసాద్, ఆర్థిక కమిటీ సభ్యులు పి కొండలరావు, తలసేమియా కమిటీ సభ్యులు కల్లయ్య, సిబ్బంది శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి అయిన సందర్భంగా శ్రీకాళహస్తిలో జనసేన నాయకుల సంబరాలు





**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, జూన్ 20.**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం లోని జిల్లా కార్యాలయంలో జనసేన కార్యకర్తలు మరియు వీర మహిళల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కొట్టె సాయి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ చెయ్యని విధంగా తన కష్టార్జితం అయిన 9.6 కోట్ల రూపాయల ప్రజల కోసం ఇచ్చిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, తాను ఎంచుకున్న పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేస్తూ కేంద్రం నుండీ వచ్చే నిధులు నేరుగా పంచాయితీలకు అందించి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులు పక్కదారి పట్టించే పరిస్థితి ప్రజలందరూ గమనించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఏ పార్టీ సర్పంచ్ లు ఉన్నా ప్రతి పంచాయతీకి సమానంగా నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి దోహదం చేస్తూనే సర్పంచ్, ఎంపీటీసి లను తలెత్తుకునేలా చేసిన ఘనత పవన్ కళ్యాణ్ కు దక్కుతుందని అన్నారు. అటవీశాఖ మంత్రిగా ఎవరూ చూపనంత చొరవ చూపి ఆంధ్ర రాష్టంలో పలుచోట్ల ఏనుగులు వలన ప్రజలకు ప్రాణనష్టం, ఆస్తి,పంట నష్టం కలుగజేస్తున్న సందర్భంలో కర్ణాటక రాష్ట్రాన్ని ఒప్పించి కుంకి ఏనుగులు మన రాష్ట్రానికి తెచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ ది అని కొనియాడారు. జనసేన పార్టీ నూటికి నూరు శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించి భారత దేశ చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించిందన్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి గా సంబంధిత శాఖలకు వన్నె తెచ్చేలా పరిపాలన అందించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో గరికపాటి చంద్రశేఖర్, ఇర్ల చిరంజీవి,ఢిల్లీ బాబు, బద్రి, పగడాల ప్రతాప్, అరిగెల వేణు, వీర మహిళ కవిత, పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ, లక్ష్మణ్, ప్రదీప్ కుమార్, మహేష్, ముని చంద్ర, ముని కుమార్, రమేష్ బాబు, వెంకటేష్ మరియు ఇతర కార్యకర్తలు

# ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండల కమిటీ అబ్జర్వర్‌గా మన్నవ రవిచంద్ర

### రవిచంద్రను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కాకర్ల







**కావలి పెన్ పవర్ జూన్ 20**

జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మన్నవరం రవిచంద్రను అధిష్టానం ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండల కమిటీ అబ్జర్వర్ గా నియమించారు. ఉదయగిరి ఇంజమూరు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కార్యక్రమం నికి హాజరైన మన్నవ రవిచంద్రను ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం మన్నవ రవిచంద్ర కూడా ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే కాకర్ల మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి నియమ నిబద్ధత క్రమశిక్షణ కలిగిన ఏకైక వ్యక్తి మన్న వ రవిచంద్ర అని తను కావలి నియోజకవర్గం లో కరోనా కష్టకాలములో నిరాశ్రయము లేని వారికి ఆశ్రయము కల్పించి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రస్తుత ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అభినందనలు పొందిన వ్యక్తిని సగర్వంగా తెలిపారు. అనంతరం కార్యకర్తల హర్షద్వనాల చేశారు. అనంతరం అనంతరం మన్నవ రవిచంద్ర మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు నన్ను అబ్జర్వర్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాకు సహకరించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్లకు మరియు బీద రవిచంద్ర కు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఆ ముగ్గురు క్రికెట్ దిగ్గజాలకు ప్రత్యేకం.. కొత్త కుర్రాడికీ?




ఆ ముగ్గురు భారత దిగ్గజ క్రికెటర్లు.. ముగ్గురూ కెప్టెన్లుగా పనిచేశారు.. ముగ్గురూ ఏదో ఒక ఫార్మాట్ లో పదివేలకు పైగా పరుగులు చేశారు.. ముగ్గురూ ఒకే రోజు అంతర్జాతీయ టెస్టు క్రికెట్ లో అడుగుపెట్టారు.. అది కూడా జూన్ 20నే కావడం విశేషం. మరి ఇదే రోజు టీమ్ ఇండియా తరఫున మరో క్రికెటర్ కూడా టెస్టు ఎంట్రీ ఇచ్చాడు. మరి ఆ దిగ్గజాల స్థాయిలోనే ఇతడూ ఎదుగుతాడని అభిమానులు భావిస్తున్నారు.

అది 1996.. అప్పటికి టి20లు పుట్టలేదు. టీమ్ ఇండియా చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఆ సమయంలో ఇద్దరు కుర్రాళ్లు టెస్టు జట్టులోకి వచ్చారు. జూన్ 20న ఇంగ్లండ్ తో ప్రఖ్యాత లార్డ్స్ లో తొలి టెస్టు ఆడారు. వారే కోల్ కతా ప్రిన్స్ సౌరభ్ గంగూలీ, కర్ణాటక ది గ్రేట్ వాల్ రాహుల్ ద్రవిడ్. విచిత్రం ఏమంటే ఈ మ్యాచ్ లో వన్ డౌన్ లో వచ్చిన సౌరభ్ గంగూలీ 131 పరుగులు చేశాడు. తొలి టెస్టులోనే, అదీ లార్డ్స్ లో సెంచరీ కొట్టాడు. ఏడో స్థానంలో దిగిన రాహుల్ ద్రవిడ్ 95 పరుగుల వద్ద ఔటై సెంచరీని చేజార్చుకున్నాడు. ఆ తర్వాతి కాలంలో వీరిద్దరూ తిరుగులేని క్రికెటర్లు అయ్యారు. కెప్టెన్లుగానూ వ్యవహరించారు. వన్డేల్లో 10 వేల పరుగులు సాధించారు. టెస్టుల్లో ద్రవిడ్ 13,288 పరుగులతో దిగ్గజంగా ఎదిగాడు. గంగూలీ 7,212 పరుగులు సాధించాడు.జూన్ 20నే అంతర్జాతీయ టెస్టు క్రికెట్ లోకి వచ్చాడు మరో దిగ్గజ విరాట్ కోహ్లి. వన్డేల్లోకి 2008లోనే ఎంట్రీ ఇచ్చినా.. టెస్టుల్లోకి రావడానికి మూడేళ్ల పట్టింది. 2011లో జరిగిన వెస్టిండీస్ టూర్ లో తొలి టెస్టు ఆడాడు. తొలి ఇన్నింగ్స్ లో 4, రెండో ఇన్నింగ్స్ లో 15 పరుగులు మాత్రమే చేశాడు. కానీ, ఆ తర్వాత గొప్ప బ్యాట్స్ మన్ గా ఎదిగాడు. టెస్టుల్లో 9,230 పరుగులు సాధించాడు. ఇటీవలే రిటైర్మెంట్ ఇచ్చాడు.పైన చెప్పుకొన్న ముగ్గురిలాగానే జూన్ 20న అంతర్జాతీయ టెస్టు క్రికెట్ లోకి అడుగుపెట్టాడు తమిళనాడుకు చెందిన సాయి సుదర్శన్. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో అదరగొట్టిన ఎడమ చేతివాటం బ్యాటర్ సాయి.. ఇంగ్లండ్ పై టెస్టు అరంగేట్రం చేశాడు. మంచి టెక్నిక్, ఓపికగా ఆడే సాయి సుదర్శన్.. భవిష్యత్ లో గొప్ప బ్యాటర్ గా ఎదుగుతాడని భావిస్తున్నారు. అదీ.. జూన్ 20కి.. నలుగురు టీమ్ ఇండియా క్రికెటర్లకు ఉన్న సంబంధం.

# ఇద్దరు సీఎంలు-ఒక ప్రాజెక్టు-కూర్చుంటే పోలా!!



రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాల్లో కీలకమైన ఘట్టానికి కేంద్రం ఎలాంటి ముగింపు ఇస్తుంది? ఎలాంటి దశ-దిశ చూపిస్తుంది? అనేది ఆసక్తికరం. తాజాగా తెరమీదికి వచ్చిన బనకచర్ల ప్రాజెక్టు కావొచ్చు. గతంలోనే ఉన్న సాగర్, శ్రీశైలం తగువులు కావొచ్చు.. వేటినైనా కేంద్రం పరిష్కరించిం దా? అంటే.. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చోటు చేసుకున్న ఇలాంటి వివాదాలను కేంద్రం ఎప్పుడూ రాజకీయ కోణంలోనే చూసిందన్నది వాస్తవం. "తెలంగాణలో అయినా.. ఏపీలో అయినా.. రాజకీయ ప్రయోజనాలు లేకుండా అడుగులు వేయడం కష్టం " అంటూ.. నిరుడు కేసీఆర్ హయాంలోనే కేంద్రం స్పష్టం చేసింది. నాడు జగన్ ప్రభుత్వం ఏపీలో తలపెట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం అయినా.. నేడు బనకచర్ల ప్రాజెక్టు అయినా.. స్వరూపం.. సాధ్యాసాధ్యాలు కూడా ఒక్కటే. వృథాగా పోతున్న గోదావరి జలాలను.. ఒడిసి పట్టి.. కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు పారించడమే. వృథాగా పోయే నీటి విషయం అయితే.. ఎందుకు ఇంత యాగీ ఉంటుందన్నది మరోప్రశ్న. వృథాగా పోయే నీటిని తీసుకుంటే.. ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ.. ఏడాదిలో మూడు నుంచి 4 మాసాల వరకు మాత్రమే నీటి వృథా మనకు కనిపిస్తుంది. కానీ, ఇతర మాసాల్లోకి వచ్చేసరికి.. గోదావరి జలాలు ఆశించిన మేరకు కూడా ఉండడం లేదు. ఇదే అసలు చిక్కు. ఈ విషయమే అసలు వివాదానికి కారణం. "నీరు ఉన్నప్పుడు తీసుకుంటే తప్పులేదు. కానీ, లేనప్పుడు కూడా లాగేస్తారు" అనేదే తెలంగాణ వాదన. పైగా.. దిగువ రాష్ట్రంగా ఉన్న ఏపీ ప్రాజెక్టులు కట్టుకుంటే.. ఇప్పుడు ఎలా ఉన్నా.. రేపు నీటి వాటాల విషయంలో రగడలు, పంతాలకు పోయే అవకాశం ఉందని తెలంగాణ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే నాడు కేసీఆర్ కూడా రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టుకు అడ్డుపడ్డారు. నేడు బనకచర్ల వ్యవహారం తెరమీదికి వచ్చింది.ఏపీకి గేమ్ ఛేంజర్ అంటూ.. చంద్రబాబు ప్రచారం చేసుకున్నా.. తెలంగాణకు ఇది ఉరి తాడవుతుందన్న అక్కడి నేతల ప్రచారం కూడా చర్చనీయాంశమే. దీంతో ఒక్కసారి ఇరు రాష్ట్రాల మంత్రులు, ముఖ్యమంత్రులు కూర్చుని మాట్లాడుకుంటే సమస్యకు ఒక పరిష్కారం దక్కే అవకాశం ఉంటుందని అంటున్నారు పరిశీలకులు. కూర్చుని చర్చించుకుంటే తప్పులే దని.. ఎవరికి ఉన్న సందేహాలను వారు తెలుసుకునేందుకు, పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందని అంటున్నారు. ఇది చంద్రబాబు ప్రకటించిన ఓపెన్ ఆఫరే అయినా.. తెలంగాణ ఏమేరకు ముందుకు వస్తుందన్నది చూడాలి.

# 'నీ తల ఎందుకు తీయకూడదు' జగన్ పై బుచ్చయ్య చౌదరి ఫైర్

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిపై టీడీపీ మాటల దాడి కొనసాగిస్తోంది. రెండు రోజుల క్రితం పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనకు వెళ్లిన మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు.. ఆ పర్యటన సందర్భంగా వైసీపీ కార్యకర్తలు ప్రదర్శించిన పోస్టర్లపై అధికార పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా తాము 2029లో అధికారంలోకి వస్తే 'రప్పా.. రప్పా.. నరికేస్తాం' అనే పోస్టరు అత్యంత వివాదాస్పదమైన విషయం తెలిసిందే. గురువారం మీడియాతో మాట్లాడిన మాజీ సీఎం జగన్ దృష్టికి ఈ విషయాన్ని మీడియా తీసుకువెళ్లగా, పుష్ప సినిమాలో డైలాగ్ చెప్పడం కూడా తప్పేనా? అంటూ విషయాన్ని తేలిక చేసే ప్రయత్నం చేశారు. అయితే జగన్ స్పందనపైనా అధికార పార్టీ అసహనం వ్యక్తం చేస్తోంది.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వంటి వారు మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలను తప్పుపట్టగా, టీడీపీకి చెందిన సీనియర్ ఎమ్మెల్యేలు ఘాటుగా స్పందిస్తున్నారు.

# చంద్రబాబు తలచుకుంటే జగన్ రెండు నిమిషాల్లో జైల్లో ఉంటారు

- మొదటి పేజి తరువాయి

తమను గెలిపించింది పరిపాలించడానికి, సంక్షేమం, అభివృద్ధి చేయడానికి తప్పితే కక్షసాధింపులతో ఎవరినో జైల్లో పెట్టడానికి కాదని స్పష్టం చేశారు. అయితే, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని, సాక్ష్యాధారాల ప్రకారమే ముందుకు వెళ్తామని హెచ్చరించారు. మద్యం కేసులో త్వరలో చార్జిషీట్ దాఖలు చేస్తారని, మనీలాండరింగ్ ఆరోపణలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొనడం జగన్ ప్రభుత్వ హయాంలోని వ్యవహారాలపై దర్యాప్తు ముమ్మరం కానుందనడానికి సంకేతంగా కనిపిస్తోంది.

**కక్ష సాధింపులు లేవు.. కానీ చట్టం నుంచి తప్పించుకోలేరు**

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు చేపట్టదని లోకేశ్ పునరుద్ఘాటించారు. "మమ్మల్ని ప్రజలు గెలిపించింది రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడానికి. అంతేకానీ, కక్ష సాధింపులతో సమయం వృథా చేసుకోం" అని అన్నారు. అయితే, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను, చట్ట ఉల్లంఘనలను మాత్రం ఉపేక్షించేది లేదన్నారు. "చట్టం తనపని తాను చేస్తుంది. సాక్ష్యాధారాలు ఉంటే ఎవరైనా చట్టం ముందు సమానులే" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

**ప్రధానితో భేటీ - యువతకు దిశానిర్దేశం**

ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీ గురించి లోకేశ్ తొలిసారి ప్రస్తావించారు. ఆ భేటీని 'అన్‌బిలీవబుల్'గా అభివర్ణించారు. మోదీ తన 25 ఏళ్ల రాజకీయ జీవితానుభవాలను తనతో పంచుకున్నారని తెలిపారు. "నాన్న నీడ నుంచి బయటకురా, కష్టపడు. భవిష్యత్తు యువకులదే, కష్టపడి ఎదగాలి" అని మోదీ తనకు సూచించినట్టు లోకేశ్ పేర్కొన్నారు.

**రాష్ట్ర అభివృద్ధి.. సంక్షేమానికి ప్రాధాన్యం**

గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన అభివృద్ధిని తిరిగి గాడిలో పెడతామని లోకేశ్ స్పష్టం చేశారు. "తల్లికి వందనం కార్యక్రమం దాదాపు 95 శాతం పూర్తయింది. జులై 5 కల్లా మిగిలిన సమస్యలు పరిష్కరించి 100 శాతం పూర్తి చేస్తాం. సూపర్‌సిక్స్ పథకాలను దశలవారీగా అమలు చేస్తాం" అని వివరించారు. జులై చివరి నాటికి విశాఖలో టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, అదే రోజు శాశ్వత భవన నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు రూ. 2000 కోట్లు క్లియర్ చేశామని, కార్యకర్తలపై గత ప్రభుత్వంలో పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఇంగ్లీష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజు ఎంతో దూరం లేదు

**పెన్ పవర్ డెస్క్:**ఆంగ్ల భాషను వలసవాద బానిసత్వానికి ప్రతీకగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అభివర్ణించారు. భవిష్యత్తులో ఇంగ్లీష్ మాట్లాడేవారే సిగ్గుపడే పరిస్థితి వస్తుందని, ప్రజలే ఆ భాషను తిరస్కరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. భారతీయ సంస్కృతి, వారసత్వాలకు స్థానిక భాషలే నిజమైన గుర్తింపునిస్తాయని, విదేశీ భాషల స్థానాన్ని అవి భర్తీ చేయాలని ఆకాంక్షించారు.

నిన్న ఢిల్లీలో ఐఏఎస్ అధికారి అశుతోష్ అగ్నిహోత్రి హిందీలో రచించిన 'మై బూంద్ హూ.. ఖుద్ సాగర్ హూ' (నేను నీటి బిందువునే కాదు.. సముద్రాన్ని కూడా) అనే పుస్తకావిష్కరణ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి, సంస్కృతికి, చరిత్రకు, మతానికి సంబంధించిన విషయాలను అర్థం చేసుకోవడానికి ఏ విదేశీ భాష సరిపోదని అన్నారు. అసంపూర్ణమైన విదేశీ భాషలతో 'సంపూర్ణ భారతం' అనే భావనను ఊహించలేమని ఆయన స్పష్టం చేశారు.

స్థానిక భారతీయ భాషలే దేశ ఉనికికి కీలకమని నొక్కిచెప్పిన అమిత్ షా, ఆంగ్లం మాట్లాడే వారు త్వరలోనే ఇబ్బందిపడే సమాజం ఏర్పడుతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఆంగ్లాన్ని వలసవాద బానిసత్వపు గుర్తుగా భావించి, దాన్ని వదిలించుకుంటారని ఆయన జోస్యం చెప్పారు.

కాగా, హిందీని బలవంతంగా రుద్దడాన్ని, నూతన విద్యావిధానంలో భాగంగా ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని (స్థానిక భాష, ఆంగ్లం, హిందీ) తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం సహా కొన్ని విపక్ష పాలిత రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## ఆంగ్ల భాషపై అమిత్ షా వ్యాఖ్యలు.. స్పందించిన రాహుల్ గాంధీ

**పెన్ పవర్ డెస్క్:**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రపంచ వేదికపై పోటీ పడాలనుకునే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం ఎంతో కీలకమని, ఇది వారి సాధికారతకు చిహ్నమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ విధంగా స్పందించారు.ఆంగ్ల భాష నేర్చుకోవడం సిగ్గుపడాల్సిన విషయం కాదని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, మెరుగైన ఉపాధి అవకాశాలను కూడా ఆంగ్ల భాష కల్పిస్తుందని ఆయన తెలిపారు. మాతృభాషకు ఎంత ప్రాధాన్యత ఉందో, ప్రస్తుత ప్రపంచంలో రాణించడానికి ఆంగ్లానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉందని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థికి మాతృభాషతో పాటు ఆంగ్లంలో కూడా తర్ఫీదు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు.ఈ సందర్భంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజంలో సమానత్వాన్ని సాధించడం ఆ రెండు సంస్థలకు ఇష్టం లేదని ఆయన ఆరోపించారు. అందుకే వారు విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.

దేశంలోని ప్రతి భాషకు దాని సొంత ఆత్మ, సంస్కృతి, జ్ఞాన సంపద ఉన్నాయని, వాటన్నింటినీ మనం గౌరవించాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే, అదే సమయంలో ప్రపంచంతో సమర్థవంతంగా పోటీ పడేందుకు వీలుగా ఆంగ్ల విద్యను కూడా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు.ఒక కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని వ్యాఖ్యానించారు. మన దేశాన్ని, సంస్కృతిని, మతాన్ని అర్థం చేసుకోవడానికి ఏ పరాయి భాషా సరిపోదని, విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించారు.

## అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడడం కూడా నేరమే... అది మర్చిపోవద్దు

- మొదటి పేజి తరువాయి

పదవుల్లో ఉన్నవారు మరింత జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు.ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించేలా ప్రవర్తించే అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలని పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని, అవసరమైతే రౌడీషీట్లు తెరిచి అలాంటి వారిని అదుపులోకి తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం

- మొదటి పేజి తరువాయి

యోగా పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. "యోగాను నిత్యం ఆచరిద్దాం. మన జీవన విధానంలో అంతర్భాగంగా మార్చుకుందాం. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నుంచే దీనికి నాంది పలుకుదాం" అని ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి అన్నారు. యోగా సాధన ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

"ప్రధాని నరేంద్ర మోదీ గారి సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్ లో జరగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం. అలాగే రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం" అని ఆయన దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. వారసత్వంగా మనకు అందిన ఈ యోగా విద్యను మనమంతా ఆచరించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# జగన్ పర్యటన సందర్భంగా మృతి చెందిన సింగయ్య కుటుంబానికి రూ. 10 లక్షల చెక్ అందించిన అంబటి

- మొదటి పేజి తరువాయి

అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు వెంగళాయపాలెంలోని సింగయ్య నివాసానికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా, పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రకటించిన రూ. 10 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును సింగయ్య భార్యకు అందజేశారు.

ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ, "సింగయ్య వైసీపీ కార్యకర్త, జగన్ అభిమాని. జగన్ పర్యటనలో కారు ప్రమాదం కారణంగా ఆయన మరణించడం బాధాకరం. ఈ విషయం తెలిసిన వెంటనే జగన్ స్పందించి, సింగయ్య కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆ చెక్కును ఆయన భార్యకు అందించాం. పార్టీ అన్ని విధాలా ఆ కుటుంబానికి అండగా ఉంటుంది" అని తెలిపారు.

సింగయ్య మృతిని కూడా కూటమి ప్రభుత్వం రాజకీయం చేయాలని చూసిందని అంబటి మండిపడ్డారు. "జగన్ పర్యటనలో పాల్గొన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారు. ఎన్ని కేసులు పెట్టినా మేం భయపడం, వాటిపై న్యాయపోరాటం చేస్తాం. అయితే, మా పార్టీ నాయకులను గానీ, కార్యకర్తలను గానీ పోలీసులు అన్యాయంగా నిర్బంధిస్తే చూస్తూ ఊరుకోబోం" అని హెచ్చరించారు. వైఎస్ జగన్ పర్యటనకు ప్రజలు రాకుండా అడ్డుకోవాలని ప్రభుత్వం పోలీసుల ద్వారా కుట్ర పన్నిందని, అయినప్పటికీ వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని ఆయన పేర్కొన్నారు.

## 'యోగాంధ్ర'తో ప్రపంచం ఏపీ వైపు చూస్తోంది...

- మొదటి పేజి తరువాయి

ప్రధాని మోదీ అభినందించారు. ఏపీ నేతల సమష్టి కృషి, పనితీరు అద్భుతంగా ఉన్నాయని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రం సరికొత్త రికార్డులను సృష్టిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు.

అంతకుముందు, యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ శుక్రవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఘన స్వాగతం పలికారు.విమానాశ్రయం నుంచి ప్రధాని నేరుగా ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని, అక్కడి నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లారు. ఈ రాత్రి ఆయన అక్కడే బస చేస్తారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం విశాఖపట్నం ఆర్కే బీచ్ రోడ్డులో నిర్వహించే భారీ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని యోగాసనాలు వేయనున్నారు. కార్యక్రమాలు ముగిసిన అనంతరం, ఉదయం 11:50 గంటలకు ఆయన ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## విశాఖలో గవర్నర్‌తో మంత్రి లోకేశ్ భేటీ... 'యోగాంధ్ర'కు సర్వం సిద్ధం

- మొదటి పేజి తరువాయి

చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి, మంగళగిరి శాలువాతో సత్కరించారు. అనంతరం, తన యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన పుస్తకాన్ని మంత్రి లోకేశ్ గవర్నర్ నజీర్‌కు అందజేశారు.శనివారం (జూన్ 21) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో 'యోగాంధ్ర' పేరిట భారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రపంచ రికార్డు లక్ష్యంగా సుమారు 5 లక్షల మందితో ఈ యోగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు పూర్తి చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కూడా పాల్గొంటున్న నేపథ్యంలో, 'యోగాంధ్ర'పై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తి నెలకొంది. ప్రధాని వస్తుండడంతో ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత చేకూరింది. ఈ బృహత్తర కార్యక్రమ ఏర్పాట్లను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. విశాఖ నగరం ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.

# 60 యుద్ధ విమానాలతో ఇరాన్ లో నిప్పుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్... వందలమంది మృతి

- మొదటి పేజి తరువాయి

ఇరు దేశాల మధ్య ఈ ఘర్షణ వాతావరణం రెండో వారంలోకి ప్రవేశించింది. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ మొదటి నుంచి వాదిస్తోంది. అయితే, తమ అణు కార్యక్రమం కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమేనని ఇరాన్ పునరుద్ఘాటిస్తోంది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో, యూరోపియన్ దేశాలు దౌత్య మార్గాల ద్వారా ఇరాన్‌ను శాంతియుత చర్చలకు తీసుకురావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ విషయంలో తమ దేశం జోక్యంపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకుంటామని సంకేతాలిచ్చారు.

ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) వెల్లడించిన వివరాల ప్రకారం, 60కి పైగా యుద్ధ విమానాలు, సుమారు 120 శక్తివంతమైన ఆయుధాలతో ఈ దాడులు జరిగాయి. టెహ్రాన్ పరిసర ప్రాంతాల్లోని పలు క్షిపణి తయారీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నారు. వీటిని ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన కీలక పారిశ్రామిక ప్రాంతాలుగా ఐడీఎఫ్ అభివర్ణించింది. క్షిపణి విడిభాగాలు, రాకెట్ ఇంజన్ల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాల ఉత్పత్తి కేంద్రాలపై దాడులు కేంద్రీకరించినట్లు తెలుస్తోంది. టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయ భవనాన్ని ఈ ఆపరేషన్‌లో విజయవంతంగా ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది.

"క్షిపణి విడిభాగాల ఉత్పత్తికి సంబంధించిన సైనిక పారిశ్రామిక ప్రాంతాలు, రాకెట్ ఇంజన్ల తయారీకి వాడే ముడిపదార్థాల ఉత్పత్తి కేంద్రాలపై దాడి చేశాం. ఇరాన్ అణ్వాయుధ ప్రాజెక్టును దెబ్బతీసే చర్యల్లో భాగంగా, టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయ భవనంపై కూడా దాడి చేయడం జరిగింది" అని ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది.

ఎస్పీఎన్‌డీ సంస్థ ఇరాన్ సైనిక సామర్థ్యానికి అవసరమైన అధునాతన సాంకేతికతలు, ఆయుధాల పరిశోధన, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమ రూపశిల్పిగా పేరుగాంచిన ఫఖ్రి జాదే 2011లో ఈ సంస్థను స్థాపించారు. తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మరింతగా ముసురుకుంది.

# భారత్ దెబ్బకు విలవిల... ఒప్పుకున్న పాకిస్థాన్ ఉప ప్రధాని

- మొదటి పేజి తరువాయి

భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'లో భాగంగా రావల్పిండి, పంజాబ్ ప్రావిన్స్‌లోని తమ రెండు కీలక వైమానిక స్థావరాలపై దాడులు జరిగాయని ఆయన అంగీకరించారు. ఈ దాడుల తీవ్రతతోనే అమెరికా, సౌదీ అరేబియా జోక్యం కోరి కాల్పుల విరమణకు సిద్ధపడ్డామని ఒక టీవీ న్యూస్ షోలో దార్ బహిరంగంగా వెల్లడించారు.పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ, "దురదృష్టవశాత్తూ, తెల్లవారుజామున 2:30 గంటలకు భారత్ మరోసారి క్షిపణి దాడులు చేసింది. రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్, పంజాబ్ ప్రావిన్స్‌లోని షోర్‌కోట్ ఎయిర్‌బేస్ (పీఏఎఫ్ బేస్ రఫీకిగా ప్రసిద్ధి) లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఈ ఘటన జరిగిన 45 నిమిషాల్లోనే సౌదీ యువరాజు ఫైసల్ నాకు ఫోన్ చేశారు. అప్పటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో నేను జరిపిన సంభాషణ గురించి ఆయనకు తెలిసిందని చెప్పారు. భారత్ దాడులు ఆపితే, పాక్ కూడా ఆపడానికి సిద్ధంగా ఉందని భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌కు తెలియజేయడానికి తనకు అధికారం ఉందా అని అడిగారు. నేను సరే సోదరా, మీరు మాట్లాడవచ్చు అని చెప్పాను.

ఆ తర్వాత ఆయన మళ్లీ ఫోన్ చేసి, జైశంకర్‌కు ఈ విషయం తెలియజేశానని చెప్పారు" అని వివరించారు.నూర్ ఖాన్ ఎయిర్‌బేస్ పాకిస్థాన్ అత్యంత కీలకమైన సైనిక స్థావరాల్లో ఒకటి. ఇక్కడ వాయుసేన కార్యకలాపాలతో పాటు వీఐపీ రవాణా యూనిట్లు కూడా ఉన్నాయి. ఇది రావల్పిండి, ఇస్లామాబాద్ నగరాల మధ్య ఉంది. రావల్పిండి పాక్ సైనిక ప్రధాన కార్యాలయం కాగా, ఇస్లామాబాద్ రాజకీయ అధికార కేంద్రం. ఇక పీఏఎఫ్ బేస్ రఫీకి పాకిస్థాన్ ప్రధాన ఫైటర్ ఎయిర్‌బేస్‌లలో ఒకటిగా పనిచేస్తుంది. ఇక్కడ చైనా తయారీ జేఎఫ్-17 ఫైటర్ జెట్లు, ఫ్రెంచ్ నిర్మిత మిరాజ్ 5 ఫైటర్లు, అలౌట్ హెలికాప్టర్లు వంటి అనేక యుద్ధ విమానాలు ఉన్నాయి.

# ఐపీఎల్ నుంచి బయటకు రాలేదా.. నిర్లక్ష్యపు షాట్‌తో డకౌటైన సాయి సుదర్శన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో అద్భుతమైన ఫామ్ కారణంగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న తొలి టెస్టులో సాయి సుదర్శన్ చోటు దక్కించుకున్నాడు. లీడ్స్ వేదికగా శుక్రవారం (జూన్ 20) ప్రారంభమైన తొలి టెస్ట్ లో అభిమన్యు ఈశ్వరన్ ను కాదని ఈ తమిళనాడు కుర్రాడిని జట్టులోకి తీసుకోవడం కాస్త ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే ఫామ్ లో ఉన్న కారణంగా సాయి సుదర్శన్ పై అందరికీ ఆడతాడనే నమ్మకాలున్నాయి. కానీ సుదర్శన్ మాత్రం తన అరంగేట్ర మ్యాచ్ లో పరుగుల ఖాతా తెరవకుండానే డకౌటయ్యాడు. సుదర్శన్ నిర్లక్ష్యపు షాట్ తో ఔట్ కావడం విమర్శలకు గురి చేస్తోంది. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ లెగ్ సైడ్ వేసిన బంతిని సాయి సుదర్శన్ ఫ్లిక్ షాట్ ఆడబోయాడు. టైమింగ్ సరిగా కుదరక షాట్ మిస్ అవ్వడంతో బంతి బ్యాట్ ఎడ్జ్ తీసుకొని వికెట్ కీపర్ చేతుల్లో పడింది. దూరంగా వెళ్తున్న బంతిని జెమీ స్మిత్ అద్భుతంగా డైవ్ చేసి పట్టుకున్నాడు. ఐపీఎల్ లో ఇలాంటి ఫ్లిక్ షాట్స్ ఆడి పరుగులు రాబట్టిన సుదర్శన్ కు టెస్టుల్లో వర్కౌట్ కాలేదు. రిస్క్ కావడంతో సాధారణంగా టెస్టుల్లో ఫ్లిక్ షాట్స్ ఆడడానికి

బ్యాటర్లు సాహసం చేయరు. కానీ సుదర్శన్ షాట్ సెలక్షన్ విమర్శలు తీసుకొని వస్తుంది. రెండో ఇన్నింగ్స్ లో ఆడకపోతే సుదర్శన్ రెండో టెస్టుకు చోటు కోల్పోయే ప్రమాదం ఉంది.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే లంచ్ సమయానికి భారత్ 2 వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. క్రీజ్ లో ఓపెనర్ జైశ్వాల్ (42), కెప్టెన్ శుభమాన్ గిల్ (0) ఉన్నారు. రాహుల్ 42 పరుగులు చేసి రాణించగా.. అరంగేట్ర టెస్టులో సాయి సుదర్శన్ డకౌటయ్యాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో స్టోక్స్, కార్స్ తలో వికెట్ తీసుకున్నారు.

# స్మిత్ ఔట్..19 ఏళ్ళ కుర్రాడు ఎంట్రీ: 53 టెస్టుల తర్వాత జట్టులో స్థానం కోల్పోయిన లాబుస్చాగ్నే



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు.. టెస్ట్ స్పెషలిస్ట్ మార్నస్ లాబుస్చాగ్నేకు ఆసీస్ సెలక్టర్లు షాక్ ఇచ్చారు. వెస్టిండీస్ తో జూన్ 25 నుంచి జరగబోయే టెస్ట్ సిరీస్ కు ఆస్ట్రేలియా స్క్వాడ్ నుంచి తప్పించారు. నాలుగేళ్లుగా ఆసీస్ జట్టులో రెగ్యులర్ గా ఉంటూ ఎన్నో కీలక ఇన్నింగ్స్ లు ఆడిన మార్నస్ పై ఫైనల్ గా సెలక్టర్లు కొరడా ఝులిపించారు. రెండేళ్లుగా లాబుస్చాగ్నే పేలవ ఫామ్ తో ఇబ్బంది పడుతున్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ ఫైనల్లో రెండు ఇన్నింగ్స్ (17,22) ల్లో విఫలం కావడంతో అతడిని జట్టులో కొనసాగించటానికి ఆసీస్ సెలక్టర్లు ఆసక్తి చూపించలేదు."మార్నస్ ఫామ్ లోకి రావాల్సిన అవసరం ఉంది. అతని ఫామ్ ఆశించిన స్థాయిలో లేదు. అతని నైపుణ్యానికి విలువనిస్తూనే ఉంటాము. అతను సవాలును సానుకూలంగా అధిగమించాలని ఆశిస్తున్నాం". అని చీఫ్ సెలక్టర్ బెయిలీ అన్నాడు. లాబుస్చాగ్నే ఓవర్ల గా తన టెస్ట్ కెరీర్ లో 104 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో 46.19 సగటుతో 4436 పరుగులు చేశాడు. వీటిలో 11 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2023లో మాంచెస్టర్‌లో జరిగిన యాషెస్ సిరీస్ తర్వాత అతను ఒక్క టెస్ట్ సెంచరీ కూడా చేయలేదు. చివరి నాలుగు టెస్టుల్లో అతని యావరేజ్ 25 మాత్రమే ఉంది. లాబుస్చాగ్నేతో పాటు స్టీవ్ స్మిత్ తొలి టెస్టుకు ఎంపిక కాలేదు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ ఫైనల్లో బవుమా క్యాచ్ అందుకునే క్రమంలో స్మిత్ చేతి వెలికి గాయమైంది. దీంతో స్మిత్ తొలి టెస్టుకు అందుబాటులో ఉండడం లేదు. రెండో టెస్టులో స్మిత్ ఆడే అవకాశం ఉంది. 51 టెస్టుల తర్వాత స్మిత్ ఒక టెస్ట్ మ్యాచ్ కు దూరం కావడం ఇదే తొలిసారి. ఆస్ట్రేలియా స్క్వాడ్ విషయానికి వస్తే స్మిత్,లాబుస్చాగ్నే స్థానాల్లో 19 ఏళ్ల సామ్ కాన్స్టాస్, జోష్ ఇంగ్లిస్‌లను సెలక్ట్ చేశారు. భారత్ తో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కాన్స్టాస్ అదరగొట్టాడు. బుమ్రా బౌలింగ్ లో ఎటాకింగ్ షాట్స్ ఆడుతూ దూకుడు చూపించాడు. మరోవైపు ఇంగ్లిస్ ఇటీవలే సూపర్ ఫామ్ లో ఉన్నాడు. బ్యాకప్ వికెట్ కీపర్ గాను జట్టులో కొనసాగుతాడు.

**ఆస్ట్రేలియా టెస్ట్ జట్టు:**

పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), సామ్ కాన్స్టాస్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లాబుస్చాగ్నే, కామెరాన్ గ్రీన్, స్టీవ్ స్మిత్, జోష్ ఇంగ్లిస్, ట్రావిస్ హెడ్, అలెక్స్ కారీ, బ్యూ వెబ్‌స్టర్, మిచెల్ స్టార్క్, సీన్ అబాట్, స్కాట్ బోలాండ్, జోష్ హాజిల్‌వుడ్, నాథన్ లియాన్, మాట్ కుహ్నెమాన్

# IPL గెలిచింది.. డొమెస్టిక్ క్రికెట్ ఓడింది: అభిమన్యు ఈశ్వరన్‌కు జట్టులో చోటు దక్కకపోవడంతో BCCI పై విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** డొమెస్టిక్ క్రికెట్?లో పరుగుల వరద పారిస్తున్నా టాలెంటెడ్ బ్యాటర్ అభిమన్యు ఈశ్వరన్?కు మరోసారి నిరాశ ఎదురైంది. టీమిండియా తరుఫున టెస్ట్ క్రికెట్?లో అరంగ్రేటం చేసేందుకు ఎంతో కాలంగా ఎదురు చూస్తోన్న ఈ బెంగాల్ బ్యాటర్?కు మరోసారి నిరీక్షణ తప్పలేదు. ఇంగ్లాండ్?తో జరుగుతోన్న ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్?కు భారత జట్టులో అభిమన్యు ఈశ్వరన్?కు చోటు దక్కింది. కానీ శుక్రవారం (జూన్ 20) లీడ్స్ వేదికగా ప్రారంభమైన తొలి టెస్టు ప్లేయింగ్ లెవన్?లో ఈశ్వరన్?కు స్థానం దక్కలేదు. ఈశ్వరన్ స్థానంలో ఐపీఎల్ 2025 పరుగుల వీరుడు సాయి సుదర్శన్ వైపు బీసీసీఐ మొగ్గు చూపింది. దీంతో భారత్ తరుపున టెస్ట్ అరంగ్రేటం కోసం ఏండ్లుగా ఎదురుచూస్తోన్న ఈశ్వరన్?కు మళ్లీ నిరాశే ఎదురైంది. అయితే.. ఈశ్వరన్ స్థానంలో జట్టుకు ఎంపికైన సాయి సుదర్శన్ తొలి టెస్ట్ ఫస్ట్ ఇన్సింగ్స్?లో డకౌట్ కావడంతో బీసీసీఐపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఐపీఎల్?లో రాణించిన ప్లేయర్లకే బీసీసీఐ జట్టులో అవకాశాలు ఇస్తుందని.. దేశవాళీ క్రికెట్?లో టన్నుల కొద్ది పరుగులు చేసిన బీసీసీఐ పట్టించుకోదని నెటిజన్లు విమర్శిస్తున్నారు.భిమన్యు ఈశ్వరన్ కు జట్టులో చోటు దక్కకపోవడంతో 'మరోసారి ఐపీఎల్ గెలిచింది.. దేశవాళీ క్రికెట్ ఓడిపోయింది" అని ఓ నెటిజన్ బీసీసీఐ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. సాయి సుదర్శన్ మంచి ఆటగాడే కానీ ఎంతో కాలంగా జట్టులో స్థానం కోసం ఎదురుచూస్తోన్న అభిమన్యు ఈశ్వరన్ కు ఒక్కసారి అవకాశం ఇవాల్సిందని మరికొందరు కామెంట్ చేస్తున్నారు.కాగా, 29 ఏళ్ల ఈశ్వరన్ 2022లో బంగ్లాదేశ్ పర్యటనలో తొలిసారిగా భారత జట్టుకు ఎంపిక అయ్యాడు. కానీ అతడికకి ఒక్క మ్యాచులో కూడా ఆడే అవకాశం దక్కలేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి కూడా టీమిండియాకు ఎంపిక అయ్యాడు. కానీ ఇక్కడ కూడా సేమ్ అదే సీన్. ఒక్క మ్యాచులో కూడా ప్లేయింగ్ లెవన్?లో చోటు దక్కలేదు. ఇప్పుడు ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ కు కూడా సెలెక్ట్ అయ్యాడు. తొలి టెస్ట్ లో ఆడే ఛాన్స్ రాలేదు. మరీ మిగిలిన నాలుగు మ్యాచుల్లోనైనా ఈశ్వరన్?కు చోటు దక్కుతుందో లేదో చూడాలి.




ఆకాంక్ష శర్మ గ్లామర్ మరియు గ్రేస్ ప్రసరిస్తుంది

# ప్రియాంక చోప్రాతో మహేష్ రొమాన్స్!



గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా- సూపర్ స్టార్ మహేష్ రొమాన్స్ కి ఛాన్స్ ఉందా? ఆ ఛాన్స్ రాజమౌళి తీసు కునే తీసుకుంటున్నాడా? అంటే అవుననే చిన్న లీక్ అందుతుంది. సాధారణంగా రాజమౌళి సినిమాల్లో రొమాన్స్ కనిపించదు. ఉన్నా? ఉన్నాదా? లేదా? అన్నట్లే ఉంటుంది. అంటే బాహుబలిలో ప్రభాస్-తమన్నా మధ్య చెరువు గట్టున సాగిన రొమాన్స్ లా. జక్కన్న సినిమాల్లో అశ్లీల సన్నివేశాలకు ఛాన్స్ ఇవ్వరు. ఆయన ఫోకస్ అంతా పాత్రలు..కథపైనే పెట్టి పనిచేస్తాడు. అవసరమైతే అర గంట సినిమా నిడివి పెంచు తానంటాడు తప్ప! బోల్డ్ సన్నివేశాలు తనవల్ల కాదంటాడు. బాహుబలి, ఆర్ ఆర్ ఆర్ ద్వారా ఆ విషయం అర్దమైంది. అంతకు ముందు తీసిన సినిమాల్లో కూడా ఎలాంటి రొమాన్స్ ఉండదు. కానీ ఎస్ ఎస్ ఎంబీ 29 లో మాత్రం హీరో-హీరోయిన్ మధ్య రొమాన్స్ డిమాండ్ చేస్తోందిట. ఆఫ్రికన్ బ్యాక్ డ్రాప్ లో సాగే స్టోరీ కావడం.. కథ చాలా వరకూ అడవిలో సాగుతుంది. పైగా అడ్వెంచర్ థ్రిల్లర్ . సోలోగా సాగే కౌబోయ్ ప్రయాణంలో మెరుపులా తారసపడిన ప్రియాంక మధ్య పరిచయ సన్నివే శాల్లోనే కొంత రొమాన్స్ రాసినట్లు లీకులందుతున్నాయి. కథ తయారీలో రాజేంద్ర ప్రసాద్ ఇలా ఉండాలని డిజైన్ చేసారుట. పెద్దాయన అంత క్లారిటీ రాసారంటే? రాజమౌళి కూడా నో ఛాన్స్ అనే అవకాశం ఉండదు. కన్విన్స్ అయి తీసే అవకాశం ఉంటుంది. సీన్స్ విషయంలో రాజమౌళి రాజీ పడరు. కానీ రొమాంటిక్ సన్నివేశాలంటే కాస్త తెగించి తీయాల్సి ఉంటుంది. ఈ సినిమా ద్వారా కొన్ని రూల్స్ ను రాజమౌళి బ్రేక్ చేయక తప్పేలా లేదు. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం థర్డ్ షెడ్యూల్ జరుగుతుంది. తదుపరి కెన్యా పయనం ఉంటుంది.



త్రిప్తి డిమ్రీ: బాలీవుడ్‌ను ఆక్రమిస్తున్న కొత్త యుగం ఫ్యాషన్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com